Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 269 పేజీలు 8 వెల : 5 మార్చి 04 మంగళవారం 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# త్వరలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీ

### 3వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాం

### మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ

### అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారాలోకేశ్ సమాధానం



అమరావతి: రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహరీల నిర్మాణానికి రూ.3వేల కోట్లు అవసరం అవుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని కాలేజీలు, స్కూళ్లలో 'ఈగల్' బృందాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల నేపథ్యంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధ్యానం ఇచ్చారు. స్కూళ్లలో ప్రహరీ నిర్మాణం, డీఎస్సీపై అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడను పూర్తిచేయాలంటే 3వేల కోట్లు అవుతుంది. మనబడి- మనభవిష్యత్తు, ఉపాధి హామీ కింద దశల వారీ చేపడుతాం. డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాలలో ఈగల్ టీంలు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని కాలేజీలకు, పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్ టీచర్ మీటింగ్లో స్టార్ రేటింగ్ ఆధారంగా మౌళిక సదుపాయాలు, మంచి విద్య అందించడంలో ప్రణాళికలు వేస్తున్నాం. సాయత్రం సభ్యులతో ఓ సమావేశం పెట్టి 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. దీనికి ఓ ప్రత్యమ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం. అసంపూర్తిగా ఉన్న పనులన్ని పూర్తిచేస్తాం. 117 జీవోకు ప్రత్యమ్నాయంగా తీసుకువచ్చే జీవో ఆధారంగా సభ్యుల సలహాలతో ముందుకు వెళతాం. నాడు నేడుపై ఆరోపణలు వచ్చాయి, నాణ్యత లేదన్నారు. దీనిపై రిపోర్టు తీసుకుని యాక్షన్ తీసుకుంటాం' అని మంత్రి లోకేశ్ చెప్పారు. 'రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌళిక సధుపాయాలకు శాంక్షన్ చేస్తున్నాం. సీసీ టివీలు, లైటింగ్ పాఠశాలల వద్ద ఏర్పాటు చేస్తాం. లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఏపీ కింద సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ది చేయాలి. డిప్యూటీ సీఎం ఎలా అయితే సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో నాల్గవ ప్రశ్న వైసీపీ సభ్యులు అడిగారు. వారికి సమాధానం ఇస్తాను అని డిప్యూటీ స్పీకర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. టీవీలో అయినా సభ్యులు సమాధానం చూసుకుంటారని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ లో చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రశంసించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు చాలా చక్కగా సమాధానం చెప్పారన్నారు. తన నియోజక వర్గంలో స్కూళ్ల బయట షాపుల సమస్యకు ఎమ్మెల్యేలు అందరూ భాగస్వాములు కావాలని మంత్రి బాగా చెప్పారని అన్నారు.

## మూడు రాజధానులనేది అప్పటి మా విధానం.. బొత్స యూటర్న్!



అమరావతి: మూడు రాజధానులే తమ ప్రభుత్వ విధానమని.. వీటిపైనే ఎన్నికలకెళ్తామంటూ గత ఎన్నికల ముందు గంభీరంగా చెప్పి మట్టికరిచిన వైకాపా.. ఇప్పుడు ఆ విషయంలో పునరాలోచనలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం కావడం, ప్రతిపాదిత మూడు రాజధానుల ప్రాంతాల్లోనూ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించడంతో తన విధానాలపై వెనక్కి తగ్గింది. మూడు రాజధానులే తమ పార్టీ విధానమని ఇప్పటివరకు గట్టిగా చెప్పిన ఆ పార్టీ నేతలు...

ఇప్పుడు వెనక్కి తగ్గారు. రాజధానిపై తమ విధానాన్ని పునరాలోచించుకుంటామని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు.

## పోసాని కృష్ణ మురళికి 10 రోజుల రిమాండ్



నరసరావుపేట: సినీ నటుడు పోసాని కృష్ణమురళికి నరసరావుపేట కోర్టు 10 రోజుల రిమాండ్ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పోసానిపై 17 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అరెస్టయి ప్రస్తుతం రాజంపేట జైలులో ఉన్న పోసానిని అక్కడి ఉన్నతాధికారుల అనుమతితో పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. క్రైమ్ నెంబర్ 142/2024 కింద పోసానిపై నరసరావుపేట టూ టౌన్ పీఎస్‌లో 153, 504, 67 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నరసరావుపేట పోలీసులకు అప్పగించే ముందు పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు.



2లో..

## కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం

తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం



2లో..

కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఏపి

తెలంగాణ నికర జలాలకు తీరని అన్యాయం

కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి

బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు

గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి

కేంద్రమంత్రి సిఆర్ పాటిల్తో సిఎం రేవంత్ భేటీ

పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ

## సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్..

బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు

తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు

ఏ ప్రమాదం జరగ్గాకుండా 12 కిలో.మీ తవ్విన చరిత్ర బీఆర్ఎస్‌ది : కేటీఆర్



2లో..



2లో..

## నేటి నుంచి మీనాక్షి సమీక్షలు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పనితీరుపై మంగళవారం నుంచి గాంధీభవన్‌లో ఏఐసీసీ కొత్త ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సమీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో పార్టీ పనితీరును తెలుసుకునే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు.



## 8న హామీలు అమలు చేయకపోతే 10వేల మహిళలు 10వేల గ్రామాల్లోకి వెళ్తారు

కోటీమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మాటెటుపోయింది..?

మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పాత్ర శూన్యం

బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత

2లో..

## ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

### పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితం రెండ్రోజులు పట్టే అవకాశం



హైదరాబాద్/విజయవాడ: తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలుపెట్టారు. అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ను అధికారులు ఓపెన్ చేశారు. ముందుగా బ్యాలెట్ పేపర్లను కట్టలు కట్టనున్నారు. ఈ ప్రక్రియ దాదాపుగా మధ్యాహ్నం 12 గంటల వరకు జరగగా, అసలు కౌంటింగ్ ప్రక్రియ ఆ తర్వాత మొదలు కానుందని అధికారులు చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు సాయంత్రం లోగా వెల్లడి కానున్నాయి. అయితే పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ఫలితం రావడానికి మాత్రం 2, 3 రోజుల సమయం పట్టే అవకాశముంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి.. తెలంగాణలో 2 టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 70 మంది అభ్యర్థులు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 90 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ 6 ఎమ్మెల్సీ స్థానాలకు ఉదయం లెక్కింపు చేపట్టారు. చెల్లుబాటు అయిన ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం సహా ఉపాధ్యాయ నియోజకవర్గానికి కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో.. వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదాములో కౌంటింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో.. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానిది ఏలూరులోని వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గుంటూరు ఏసీ కాలేజీలో కొనసాగుతోంది.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

# ఎన్నికల సంఘం

## విశ్వసనీయతపై నీలినీడలు !

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారులో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమాన్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా
చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయటపడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని పటిష్టంగా, మరింత పారదర్శకంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరుకు అడ్డుకట్టు పడాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నకుంటారు.

## నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ మరియూ ఉచిత హ్యాండ్ ఎంబ్రాయిడర్ శిక్షణ.

బిప్రభుత్వ జూనియర్ కళాశాల,

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు మార్చి 3 సోమవారం – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఈనెల 20 నుండి ఎమ్మిగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ,హ్యాండ్ ఎంబ్రాయిడర్ (మహిళలు కు మాత్రమే) శిక్షణా అందించడానికి ఏర్పాట్లు చేశారు. 30 సీట్లు మాత్రమే ఉన్న ఈ శిక్షణ కార్యక్రమంలో ఈనెల 20 నుండి కొత్త బ్యాచ్ కు శిక్షణ ప్రారంభమవుతుంది. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా పూర్తిచేసిన యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని, శిక్షణకు ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈనెల 10 వరకు మధ్యానం 01:30 PM గంటల నుండి సాయంత్రం 5:00 %ూవీ% గంటల వరకు ఎమ్మిగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సంస్థ సిబ్బంది తెలిపారు. మరిన్ని వివరాలకు శ్రీనివాసులు – 7799494856 నంబరును సంప్రదించాలని వారు కోరారు.

## రక్తదాన ప్రధాత, మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి అధ్యక్షులు కు ఘనంగా సన్మాం...ఇలాంటి సామాజిక సేవకులు సమాజానికి అవసరం"!

**జాతీయ , రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు, భవాని రవికుమార్.**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు మార్చి 3 సోమవారం పట్టణంలోని స్థానిక అర్ అర్ రెసిడెన్స్ సంస్థ (రాజ భోజనం) హొటల్ లో జనసేన పార్టీ పాణ్యం నియోజకవర్గ ఇంచార్జి, జనసేన పార్టీ సమన్వయ కర్త, జిల్లా "చిరంజీవి యువత " అధ్యక్షుడు చింతా సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన జిల్లా "చిరంజీవి యువత ఆత్మీయ సమావేశం" జరిగింది, ఈ కార్యక్రమంలో రక్తదాన ప్రదాత, ఎన్నో మార్లు రక్తదానం చేసిన ఎమ్మిగనూరు తాలుకా జనసేన పార్టీ నాయకులు, "మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి" అధ్యక్షులు బి సి నాగరాజు గారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ప్రముఖ నాయకులు తాతాంశెట్టి నాగేంద్ర, సుంకర శ్రీనివాసులు, వీరమహిళల అకెపాటి సుభాషిని, జాతీయ "చిరంజీవి యువత" అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు, రాష్ట్ర "చిరంజీవి యువత" అధ్యక్షుడు భవాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు, తదనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 14న "జనసేన పార్టీ" అవిర్భావ దినోత్సవాన్ని అలాగే 24న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా సన్మానించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ రెండు దినోత్సవాలు మన మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ కు, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జనసైనికులకు పండగ లాంటివని కావున పలు రకాల సామాజిక
సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు,
ఈ కార్యక్రమంలో తాలుకా జనసేన పార్టీ నాయకులు, "మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ
ఫ్యాన్స్ సమితి" అధ్యక్షులు బి సి నాగరాజు మాట్లాడుతూ నా జన్మ మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ కోసం అంకితమని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి
చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్, జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమయ పాలన మరియు అధికార దుర్వినియోగం చేస్తున్న వీఆర్వో ప్రభాకర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్...

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



మంత్రాలయం మార్చి 3 సోమవారం మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామం నందు సమయం పాలన మరియు అధికార దుర్వినియోగం చేస్తున్న విఆర్ఓ ప్రభాకర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయ పాలన అందించుకున్నటువంటి చిలకలడోణ లో ఉన్న గ్రామంలోని ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అందువలన విఆర్ఓ ను వెంటనే సస్పెండ్ చేసి తగిన న్యాయం చేయాలని చిలకలడోణ ప్రజలు ప్రజలు ఎన్నో సమస్యలపై వస్తుంటారని కానీ ఈయన మాత్రం అందుబాటులో లేకపోవడంతో చానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయనకు ఫోన్ చేసి ఫోన్ ద్వారా సార్ ఎక్కడున్నారని అడిగితే నేను ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నాను ఎందుకు నిమిత్తం వెళ్లారు సార్ మా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ఇష్టం సారంగా తిరుగుతున్నారు సార్ మూమెంట్ లెటర్ ఉందా అని అడగగా నీకెందుకు అంటూ అవన్నీ మీకు చెప్పాల్సిన అవసరం లేదు నేను వెళ్ళగా అక్కడే ఉన్నటువంటి విఆర్ఓ ప్రభాకర్ సార్ మీకు మూమెంట్ లెటర్ ఏమైనా ఇచ్చారా అని అడగగా మాకు ఏమీ ఇవ్వలేదని సమాధానం దాటి వేస్తున్నారు.పదకొండు గంటల సమయం కావస్తున్న రాకున్నటువంటి ఇలా ఎన్నిసార్లు చెప్పినా కూడా సమయం పాలన పాటించినటువంటి విఆర్వో పై అధికారులు స్పందించి వేంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ భరద్వాజ్ గారికి ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ విన్నవించుకున్నారు. లేనియెడల ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో శక మహానంది,సల్మాన్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయం: శ్రీ రాజరాజేశ్వరి జ్ఞాన పీఠం పీఠాధిపతి మూర్తి స్వామి.

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 03**



రేణిగుంట విమానాశ్రయం మార్గం వద్ద గల క్రీడా మైదానంలో రమేష్ లెవెన్స్ ఆధ్వర్యంలో వై 11'%ం% ప్రీమియర్ లీగ్ టి10 క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రాజరాజేశ్వరి జ్ఞాన పీఠం పీఠాధిపతి మూర్తి స్వామి పాల్గొన్నారు. ముందుగా క్రీడా మైదానం వద్ద చేరుకున్న పీఠాధిపతికి టోర్నమెంట్ నిర్వాహకులు రమేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. మూర్తి స్వామి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా టోర్నమెంట్ను వీక్షించిన తర్వాత విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్లో ఫైనల్స్ లో తలపడ్డ రచ్చ రంబోలా వైజాగ్ లెవెన్స్, చోట లెవెన్స్ లో విజేతగా నిలిచిన చోటా లెవన్స్ సభ్యులకు కప్పుతో పాటుగా లక్ష రూపాయల బహుమతినీ శ్రీ రాజరాజేశ్వరి జ్ఞానపీఠం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించి అందజేశారు. ఈ సందర్భంగా మూర్తి స్వామి మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకుడు దామినేడు పదవ వార్డు మెంబర్ రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ హాస్పిటల్స్ అధినేత కోడూరు బాలసుబ్రమణ్యం, డాలర్స్ గ్రూప్ ఇన్చార్జి సోము,జట్టు కెప్టెన్ జశ్వంత్ వైస్ కెప్టెన్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బుట్టా రేణుక గారి ఆదేశానుసారం 24వ వార్డు కార్యకర్త రమేష్ గారిని వైయస్ఆర్‌సీపీ నేతల పరామర్శ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు మార్చి 3 సోమవారం పట్టణం 24వ వార్డు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రవిచంద్ర గారి కుమారుడు రమేష్ ఇటీవల అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ నేతలు ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా, ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప మునిసిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్ , 24వ వార్డు ఇంచార్జ్ రుద్రాక్షల బజారి గభ చేనేత జిల్లా అధ్యక్షుడు వై.ఎం.కె. శివప్రసాద్ రమేష్ గారిని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని గమనించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మిగనూరు.

## మహిళ సాధికార వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



: పట్టణంలోని జ్ఞాన సరస్వతి డిగ్రీ కళాశాలలో సీఐ వెంకటేశ్వరరావు ,ఎస్సైరమేష్ బాబు,ఆధ్వర్యంలో డిగ్రీ మొదటి,రెండవ సంవత్సరం విద్యార్థులకు మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు.వారుమాట్లాడుతూవిద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను తెలుసుకోవడానికి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో కరస్పాండెంట్ జి.రమేష్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## యువత సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనలి

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



సమాజ సేవా కార్యక్రమాల్లో యువత తోడ్పాటు అందించాలని బేతంచర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ సాగరిక, అన్నారు.సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బేతంచెర్ల ఆధ్వర్యంలోదాత విద్యుత్ శాఖ లైన్మెన్ అలా కృష్ణమూర్తి సహకారంతో రోగులకు గర్భిణీలకు మహిళలకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు.కార్యక్రమంలో అధ్యక్షులు సూర మధు సుధాకర్ రెడ్డి,వలి భాషా కేశల్ నాయుడు రాజు పాల్గొన్నారు.

## ఆర్లబండ పీఠాధిపతి వారి నామకరణ మహెూత్సవంలో పాల్గొన్న వైయస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



మంత్రాలయం మార్చి 3 సోమవారం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారి ఆదేశాల మేరకు హొజరు కోసిగి మండలం ఆర్లబండ గ్రామంలోని వెలసిన శ్రీ వెంకావధూత మఠం నందు పీఠాధిపతి శ్రీ మర్రిస్వామి మహాస్వామి కుమారుడు శ్రీ కృష్ణ స్వామి,శ్రీమతి పూర్ణిమమ్మ పుణ్య దంపతుల కవల పిల్లల నామకరణ మహెూత్సవంకు ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా శ్రీ శాంభవి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,పీఠాధిపతి శ్రీ మర్రిస్వామి తాత,శ్రీ కృష్ణ స్వామి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు బెట్టన గౌడ,కామనదొడ్డి నరసింహులు గౌడ్,గ్రామ నాయకులు యంపిటిసి తాయమ్మ, పరుశు రాం,గాదిరెడ్డి,వెంకటేష్, హనుమప్ప,ఆదెప్ప,బసవరాజు, ఇస్మాయిల్, కాశీం, షేక్షావలీ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# పింఛన్ల పంపిణీలో నందికొట్కూరు మున్సిపాలిటీ మొదటి స్థానం

**నందికొట్కూర్ మార్చి 2 ఉత్తేజిత ప్రతినిధి**




ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం లో 98.62 శాతం పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.నంద్యాల జిల్లా పింఛన్ల పంపిణీలో నందికొట్కూరు మున్సిపాలిటీ 98. 62 శాతంతో జిల్లాలోని నందికొట్కూరు మున్సిపాలిటీ మొదటి స్థానంలో ఉంది అని అన్నారు ఈ యొక్క పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శ్రమించిన ప్రతి అధికారికి కృతజ్ఞతలు తెలిపారు ఇలాగనే ప్రతి కార్యక్రమాన్ని ముందుండి బాధ్యతగా పనిచేసే నందికొట్కూరు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిద్దామని తెలిపారు ప్రతి అధికారి తనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తే ఏ సమస్యలు ఉండవని అన్నారు కాబట్టి ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం దిశగా పనిచేయాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు

## కోళ్ల బావాపురం గ్రామంలో ఎక్సైజ్ పోలీసులు గ్రామసభ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి3:**




నవోదయం 2.O కార్యక్రమంలో భాగంగా కర్నూలు అసిస్టెంట్ కమీషనర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆర్.హనుమంతరావు ఆధ్వర్యంలో సోమవారం నందికొట్కూరు మండలం, కొల్లబావాపురం గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటుసారా వలన అనేక అనర్థాలు ఉన్నాయి, సాంఘికంగా, ఆర్థికంగా, చట్టపరంగా నష్టాలు ఎదుర్కొంటు జీవితాన్ని గడిపే కంటే మీ జీవితాలలో మార్పు తెచ్చుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవోదయం 2.Oకార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎక్సైజ్ సి.ఐ రామాంజనేయులు ఎస్.ఐ జప్రూళ్ల, బ్రహ్మణకొట్కూరు ఎస్.ఐ పూజారి తిరుపాలు, పంచాయతీ సెక్రటరీ శివన్న తదితరులు పాల్గొన్నారు.

## టిటిడికి రెండు ఎలక్ట్రిక్ స్కూటర్లు విరాళం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి ,మార్చ్ 03**





తిరుపతి ఏఎంఆర్‌డి బిల్డర్స్ ఎండిలు శ్రీ మారుతి నాయుడు, శ్రీ దేవేంద్ర నాయుడు సోమవారం రూ.2.28 లక్షలు విలువైన రెండు బజాజ్ ఎలక్ట్రిక్ స్కూటర్లు టిటిడికి విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట స్కూటర్లకు పూజలు నిర్వహించి డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథంకు స్కూటర్ల తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ శ్రీ సుబ్రమణ్యం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమరావతికథల సృష్టికర్త సత్యం శంకరమంచి జయంతి

**గుంటూరు:** అమరావతి కథల సృష్టికర్త ఆయిన సత్యం శంకరమంచి జయంతి మార్చి 3న జరుపుకుంటున్నాం. సత్యం శంకరమంచి పుట్టి ఇప్పటికి 88ఏళ్ళు పూర్తయ్యాయి. కానీ, 50ఏళ్లకే ఆయనకు నూరేళ్లు నిండాయి. నూరేళ్లే కాదు,ఎన్నేళ్ళైనా నిండుగా నిలిచివుండే అజరామరమైన అమరావతి కథలు అపురూప శిల్పాలు అని ఎందరెందరో మహామహులు పొగడ్తల పొన్నచెట్లు నాటారు. ఈ కథా సంపుటిని 1979లో రాష్ట్ర సాహిత్య అకాడెమి పురస్కారం వరించింది. శ్యామ్ బెనెగల్ వంటి దిగ్ దర్శకుడు ఈ కథలను దృశ్యమానం చేశారు. దానితో, తర్వాత తరాలకు ఈ సంపద చేరింది. అల్పాక్షరాల అనల్పార్థ రచన అన్నాడు పాల్కురికి సోమనాథుడు. ఆ సూత్రాన్ని అక్షరాలా పాటించినవాడు సత్యం శంకరమంచి. ఒక్క పేజీ నిడివిలోనే అద్భుతమైన కథాకథన శిల్పాన్ని సృజియించి, తెలుగు సాహిత్యజలధిని ఆశ్చర్యంలో ముంచివేసిన ఆధునిక రచయితను తలచుకుందాం. గుంటూరు జిల్లా అమరావతి చాపాడులో మార్చి 3వ తేదీ, 1937లో శేషమ్మ, కుటుంబరావు దంపతులకు జన్మించాడు. 1987 వ సంవత్సరం మే 21వ తేదీ నాడు, యాభైఏళ్ళ నడి వయస్సులోనే అమరపురికి వెళ్ళిపోయాడు. అన్నింటిలోకి తలమానికం అమరావతి కథలు. ఇది 100 కథల సంపుటి. ఏ కథ కూడా ఒక్క పేజీకి మించదు. ఆ చిన్న స్థలంలోనే అద్భుతమైన భవనం నిర్మించిన ఘనత ఆయన సొత్తు. అమరావతి అతనికి బాగా తెలిసిన ఊరు. గడిపిన ఊరు. గాలి పీల్చిన ఊరు. నీరు తాగిన నేల. ఎంతోమంది మనుషులను, మనసులను చూసిన ఊరు. ఆ మట్టి వాసన, ఆ జ్ఞాపకాల నుంచే కథలు అల్లాలని ఎప్పుడో సంకల్పం చేసుకున్నాడు. మస్తిష్కాన్నే పుస్తకంగా చేసుకొని, గుండె గుడిలో కొన్ని కథలు అల్లుకున్నాడు. పురాణం సుబ్రహ్మణ్యశర్మ పూనికతో, వాటిని గుండె నుంచి తీసి, అక్షరబద్ధం చేశాడు. అవి చరిత్ర సృష్టించాయి. ఇంతటి కథకుడు మన తెలుగువాడు కావడం మన భాగ్యం. ఈ కథలు చదివితే తెలుగుదనం, తెలుగు సంస్కృతి, తెలుగు భాష చేరువవుతాయి. ఇటువంటి వారి కృషి వల్ల తెలుగు ఎప్పటికీ దూరమవదనే విశ్వాసం పెరుగుతూనే ఉంటుంది.

# నరువి హాస్పిటల్‌లో కుప్పం రోగికి అత్యంత అరుదైన చికిత్స

మెదడులో చిట్లి పోయిన రక్త నాళాలతో కోమాలో ఉన్న వ్యక్తికి 8గంటల పాటు చికిత్స చేసి విజయవంతం చేశాం
మెడికల్ టీమ్ ను అభినందించిన డాక్టర్ జీవి సంపత్




**వేలూరు, ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 03.**

ఆంధ్రప్రదేశ్ లోని కుప్పంకు చెందిన 55ఏళ్ల వ్యక్తికి వేలూరు నరువి ఆసుపత్రిలో అత్యంత అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం భారత దేశంలోనే మొదటి సారి.ఈ సర్జరీలో పాల్గొన్న మెడికల్ టీమ్ ను నరువి ఆసుపత్రి ఛైర్మెన్ డాక్టర్ జీవి సంపత్ అభినందనలు వ్యక్తం చేశారు. చికిత్స పూర్తి చేసుకున్న రోగి పూర్తిగా కోలుకోగా, తన దిన చర్యను రొటీన్ గా కొనసాగిస్తున్నారు.ఈ సర్జరీదాదాపు 8గంటల పాటు చేపట్టారు. అత్యంత ప్రతిభావంతులైన డాక్టర్ల బృందం అత్యంత నాణ్యంగాను, ప్రత్యేక నాయకత్వంలో నిర్వహించారు.దీనిపై నరువి హాస్పిటల్స్ ఛైర్మెన్ డాక్టర్ జీవి సంపత్ విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కుప్పంకు చెందిన రోగి కొద్ది నెలల క్రితం వేలూరులోని నరువి ఆసుపత్రి చేరినట్లు తెలిపారు తల వాచి పోవడంతో పాటు స్పృహ కోల్పోయి ఉన్నట్లు తెలిపారు. అతనిని పరీక్షించిన న్యూరో సర్జన్లు, కార్డియో సర్జన్లు, అనస్థీషియాల బృందం అతని పరిస్థితిపై చర్చించారని అన్నారు. తలలో మెదడు వద్ద నరాలు చిట్లి పోయి ఉండటంతో శస్త్ర చికిత్స చేయాలనే నిర్ణయానికి వచ్చారు. దీనికి గాను న్యూరో సర్జన్ డాక్టర్ పాల్ హెన్రీ నాయకత్వంలో డాక్టర్ భూపేష్ పుగళేంది, డాక్టర్ శివకుమార్, కార్డియో సర్జన్ డాక్టర్ వినాయక్ శుక్ల, డాక్టర్రే జార్జి, అనస్థీషియన్ డాక్టర్ శరవణన్, డాక్టర్ రాజశేఖర్ లతో టీమ్ ఏర్పడింది.ఈ సర్జరీ సమయంలో మెదడుకు వెళ్లే రక్తాన్ని శరీరంలోని హార్ట్-లంగ్ మెషీన్లకు మళ్లించారు. బ్లడ్ క్లాట్ కాకుండా దానికి తగిన ప్రత్యేకమైన మందులను అందజేసినట్లు తెలిపారు. దీంతో శరీరం 18డిగ్రీల ఉష్ణోగ్రతకు తగ్గింది. సాధారణంగా మనిషికి 36డిగ్రీల ఉష్ణోగ్రత అవసరం ఉంటుందని అన్నారు. శరీరం ఉష్ణోగ్రత తగ్గడం వల్ల మెదడకు రక్షణ కల్పించినట్లు చెప్పారు. మెదడుకు సర్జరీ పూర్తయిన తరువాత శరీరం సాధారణ ఉష్ణోగ్రతకు చేరుకుందని అన్నారు. గుండె పని చేయడం తిరిగి ప్రారంభించిందని చెప్పారు. రక్తం తిరిగి శరీరంలోని అన్ని విభాగాలకు ప్రసరణ కొనసాగించ బడిందన్నారు. కొద్ది రోజుల తరువాత మురళి పూర్తిగా కోలుకున్నాడని సాధారణ జీవనంలోకి వచ్చిన తరువాత డిశ్చార్జి

# ప్రభుత్వ నిబంధనాలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇటుకుల బట్టిలపై చర్యలు తీసుకోవాలనీ,

**ఇటుకుల బట్టిలలో 8 మంది కార్మికుల మరణాలపై సమగ్ర విచారం జరిపించాలనీ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు: ఏఐటియుసి**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూర్ మార్చి 3 సోమవారం నియోజకవర్గంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూన్న ఇటికుల బట్టీలపై చర్యలు తీసుకుని,అదేవిధంగా పనిచేస్తూ మరణించిన 8 మంది కార్మికుల మరణాలపై సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ సోమవారం రోజు స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటియుసి తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు పట్టణ కార్యదర్శి విజేంద్ర , సహాయ కార్యదర్శి ఎల్లప్ప,శివ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇటుకలు బట్టీల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారి పక్కన ఇటుకుల బట్టిలు ఏర్పాటు చేయకూడదని నిబంధనలు ఉన్న అందుకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని రహదారిపై వెళ్లే వాహనాలకు బట్టీలు నుంచి వచ్చే కాలుష్యం,మట్టి,పొగ వల్ల ప్రమాదాలు జరిగి ప్రజలు మరణించడం జరుగుతుందని వారు తెలిపారు.ఇటుకులు బట్టి నిర్వహించాలంటే గనులు శాఖ,పరిశ్రమల శాఖ,రెవిన్యూ శాఖ కార్మిక శాఖ,విద్యుత్ శాఖ,అటవీ శాఖ,రవాణా శాఖ ల నుండి అనుమతులు తీసుకోవాలని,ఇక్కడ నిర్వహిస్తున్న బట్టీలకు ఆ శాఖల అనుమతి లేకుండా ఇష్ట సారంగా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు.ఈ ఇటుకుల బట్టిలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద బీమా,ఇండ్లు సౌకర్యం ,కనీస వసతులు కల్పించకుండా కార్మికులతో పనిచేయుచుకుంటున్నారని వారు తెలిపారు.

ఇటుకుల బట్టీలపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన ఏమాత్రం స్పందించడం లేదని,ఇటుకులు

బట్టిల వైపు చూడకుండా యజమానులు తహసిల్దార్ కు ఏమైనా నల్ల

కవర్లు ఇచ్చారేమోనీ అనుమానాలు వస్తున్నాయాని, కాబట్టి ఇటుకులు బట్టి వైపు కన్నెత్తి చూడం లేదని, ఈ వ్యవహారంలో తక్షణమే తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

సబ్ కలెక్టర్ స్పందిస్తూరేపు రోజున ఇటుకుల బట్టిలకు స్వయంగా వెళ్లి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇటుకుల బట్టిలపై సమగ్ర విచారణ చేపడతామని, జాతీయ రహదారులకు చుట్టుపక్కల ఉన్న ఇటుకుల బట్టిల యజమానులపై చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని అప్కాసు ఉండాలని

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు మార్చి 3 సోమవారం పట్టణంలో స్థానిక సిఐటియు మార్చి 5న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయండి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిలుపు మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులు 20 సంవత్సరాల నుంచి పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు పనిచేస్తున్నారు గత ప్రభుత్వము పాదయాత్రలో మిమ్మల్ని పర్మిట్ చేస్తాము జగనన్న హామీ ఇచ్చిన ఐదు సంవత్సరాలు గడిచిన కార్మికులను పట్టించుకోలేనందున గత ప్రభుత్వాన్ని గద్దె దించారని నేడు టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల సభల్లో ఇవ్వగలం పాదయాత్రలో గౌరవ సీఎం గారు హామీ ఇచ్చారని నేటికీ 9 మాసాలు గడుస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నందున మార్చి 5న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయుటకు సోమవారం ఉదయం క్లస్టర్ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జె నాగరాజు కే ఇస్మాయిల్ సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ తేదీ 6/2/2025 టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాంట్రాక్టు కార్మికులను ప్రైవేటు ఏజెన్సీ లాకు అప్పగిస్తాం అప్కాసును రద్దు చేస్తాం మంత్రి మండల నందు తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని సిఐటి యు నాయకులు తెలిపారు అలాగే కార్మికులకు గ్రావిటీ పెన్షన్ కారుణ్య పోస్టులు తదితర సమస్యలను పరిష్కరించాలని మార్చి 5న చలో విజయవాడ మహా ధర్నాను జయప్రదం

చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు

ఈ సమావేశంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కే సల్మాన్ కే కాజా బి రంగస్వామి పౌలు రాజు, శాంతిరాజు బి మునీంద్ర శైలజ దేవి మాత కార్మికులు పాల్గొన్నారు

# మార్చి 5న తరిగొండ శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 03.**



తరిగొండ శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయంలో మార్చి 6 నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు మార్చి 5వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల మధ్య అంకురార్పణ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆలయ పరిసరాలలో చలువపందిళ్లు, రంగోళీలు, క్యూలైన్లు, బారీకేడ్లు, ఆలయం, మాడ వీధుల్లో శోభాయమానంగా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 8 నుండి 10 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :

తేదీ06-03-2025
ఉదయం %-% ధ్వజారోహణం(ఉదయం 8 నుండి 8.30 గంటల మధ్య మీన లగ్నంలో)
రాత్రి %-% హంసవాహనం,
07-03-2025
ఉదయం %-% ముత్యపుపందిరి వాహనం
రాత్రి %-% హనుమంత వాహనం
08-03-2024
ఉదయం %-% కల్పవృక్ష వాహనం
రాత్రి %-% సింహ వాహన09-03-2025
ఉదయం %-% తిరుచ్చి ఉత్సవం
రాత్రి %-% పెద్దశేష వాహనం
10-03-2025
ఉదయం %-% తిరుచ్చి ఉత్సవం
రాత్రి %-% గజవాహనం
11-03-2025
ఉదయం %-% తిరుచ్చి ఉత్సవం
రాత్రి %-% సర్వభూపాల వాహనం(సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు)
కల్యాణోత్సవం (రాత్రి 8 నుండి 10 గంటల వరకు),
గరుడ వాహనం( రాత్రి 11 నుండి తెల్లవారుజామున 2 గంటల వరకు)
12-03-2025
ఉదయం %-% రథోత్సవం
రాత్రి %-% ధూళి ఉత్సవం
13-03-2025
ఉదయం %-% సూర్యప్రభవాహనం

రాత్రి %-% చంద్రప్రభ వాహనం (సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు), పార్వేట ఉత్సవం( రాత్రి 7 నుండి 8 గంటల వరకు), అశ్వ వాహనం (రాత్రి 8.30 నుండి 10.30 గంటల వరకు)
14-03-2025
ఉదయం %-% వసంతోత్సవం (ఉదయం 7 నుండి 9 గంటల వరకు), చక్రస్నానం (మధ్యాహ్నం 12.05 గంటలకు)
రాత్రి %-% ధ్వజావరోహణం. ( రాత్రి 8 గంటలకు)
మార్చి 15వ తేదీ సాయంత్రం 5 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగం నిర్వహించనున్నారు.

ఉత్తేజిత దినపత్రిక





# రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గాలంటే...

రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే స్ట్రోక్స్, గుండెపోటు వంటి సమస్యలు వస్తాయి. శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు అవసరం. కానీ, ఆ కొవ్వుని సరైన స్థాయిలో ఉంచుకోవాలి. శరీరంలోని కొవ్వుని కరిగించడంలో వాము హెల్ప్ చేస్తుంది. దానిని ఎలా తీసుకోవాలో తెలుసుకోండి.

రక్తంలో కొవ్వు.. కొవ్వు అనేది రక్తం, కణాల్లో కనిపించే మైనపు పదార్థం. శరీరంలోని కొవ్వుని కాలేయం ఎక్కువగా వాడుతుంది. మిగిలినది మనం తినే ఆహారం నుండి వస్తుంది. శరీరానికి కొవ్వు అవసరం. ఇది శరీరంలో విటమిన్ డి, హార్మోన్లు, ద్రవాలను తయారుచేస్తాయి. శరీర అవయవాల పనితీరుకు హెల్ప్ చేస్తుంది. కానీ, ఎక్కువ అయితే మంచిది కాదు. శరీరంలో ఇది చాలా ఎక్కువగా ఉంటే ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది.



ఇది ఎక్కువ రోజులు కొనసాగితే గుండెలోని ధమనులకి మంచిది కాదు. దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే కొవ్వు స్థాయిని అదుపు చేయాలి. సహజంగా కొవ్వుని కంట్రోల్ చేసేందుకు వాము హెల్ప్ చేస్తుంది. వాములో పోషకాలు.. వాములో నియాసిన్, థయామిన్, సోడియం, ఫాస్పరస్, పొటాషియం, ప్రోటీన్, జింక్, ఐరన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, సోడియం, ఫొలేట్, విటమిన్ ఎ, మెగ్నీషియం, కాల్షియం వంటి విటమిన్స్, మినరల్స్ ఉన్నాయి. ఇందులో కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, యాంటీ ఆక్సిడెంట్స్ కూడా ఉన్నాయి. ఇందులో ముఖ్యమైన నూనె ఉంటుంది. కొవ్వుని ఎలా తగ్గిస్తుంది.. వాములోని ఫైబర్, ఫ్యాటీ యాసిడ్స్ ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్‌కి హెల్ప్ చేస్తాయి. ఇది ఆహారానికి రుచిని ఇస్తుంది. ముఖ్య పోషకాల స్టోర్ హౌస్. ఆయుర్వేదం వామును ఎక్కువగా సిఫార్సు చేస్తుంది. వాములో యాంటీ హైపర్లిపిడెమిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేస్తాయి. ఎలా తీసుకోవాలి.. వాము మంచిదే అయినప్పటికీ, ఎక్కువగా తీసుకోకూడదు. వాముని వంటలో వాడుతుంది. ఓ గ్లాస్ నీటిలో ఓ టీ స్పూన్ లేదా ఐదు గ్రాముల వాము వేసి స్టౌ ఆఫ్ చేయండి. కొన్ని నిమిషాలు అలానే మరిగించాలి. ఆ తర్వాత గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగాలి. దీనిని నానబెట్టి తాగితే శరీరంలో థైమోల్ శోషణ వేగవంతం అవుతుంది. బెస్ట్ రిజల్ట్స్ కోసం ఉదయాన్నే తాగాలి. ఇది గుర్తుంచుకోండి.. వాముని ఎక్కువగా తీసుకుంటే కళ్ళు తిరిగి, వికారం, వాంతులు అవుతాయి. దీని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. వాముని శారీరక స్థితిని బట్టి వైద్యుల సలహా మేరకు తీసుకోవాలి. వాము ప్రయోజనా లు పొందడానికి దీనిని ఆహారంలో తీసుకోవాలి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.





# పెద్దవారికి థైరాయిడ్ ఉంటే..

ఈ రోజుల్లో థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య ఎక్కువవుతోంది. వృద్ధుల్లోనూ థైరాయిడ్ సమస్య ఎదురవుతోంది. వయస్సు మీద పడినవారిలో ఎక్కువగా హైపోథైరాయిడి జం వచ్చే అవకాశం ఉంది. వృద్ధుల్లో థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గుతుంది, ఇది వయసుతో పాటు నెమ్మదిగా ఎక్కువవుతుంది కూడా. అయితే, చాలా మందికి హైపోథైరా యిడిజం ఉన్నట్లు తెలియదు. లక్షణాలు సరిగ్గా కనిపించకపోవ డం, వేరే అనారోగ్యాల కారణంగా.. హైపోథైరాయిడిజం ఉందని తెలుసుకోలేరు. థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గితే.. శరీరంలో అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. థైరా యిడ్ హార్మోన్ విడదుల తక్కువైతే.. జ్ఞాపకశక్తి తగ్గిపోవచ్చు, చర్మం పొడిబారటం, మలబద్ధకం, బరువు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. వృద్ధుల్లో హైపోథైరాయిడిజమ్ లక్షణాలు ఎలా ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం. కీళ్లు, కండరాలు నొప్పులు.. వయస్సు మీద పడేకొద్దీ.. కీళ్లు, కండరాల నొప్పులు రావడం సహజం అయితే, శరీరంలో థైరాయిడ్ స్థాయిలు తగ్గినా.. కీళ్లు, కండరాల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. . హైపోథైరాయిడిజమ్‌లో జీవక్రియ నెమ్మదిస్తుంది, దీంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్లు, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. థైరాయిడ్ హార్మోన్లు మోతాదు తక్కువైతే.. శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు పెరిగిపోతాయి. మలబద్ధకం.. శరీరంలో థైరాయిడ్ హార్మోన్ హార్మోన్లు పడిపోతే.. మలబద్ధకం సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. థైరాయిడ్ హార్మోన్ తక్కువైతే.. శరీరంలో పేగు కదలకలు మందగిస్తాయి. దీని కారణంగా స్టీల్ మూవ్‌మెంట్ తక్కువగా ఉంటుంది.గుండె సమస్యలు.. హైపోథైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె సమస్యలకు దారితీస్తాయి. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నీరసం ఆవహిస్తుం టుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుం ది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీ స్తుంది. మానసిక సమస్యలు.. థైరాయిడ్ పనితీరు తగ్గితే.. కుంగుబాటు (డిప్రెషన్)కు దారితీస్తుంది. కొందరు భ్రాంతులకూ లోనవుతుంటారు. మతిమరుపు.. జ్ఞాపకశక్తి తగ్గటం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపో వటమూ హైపోథైరాయిడిజమ్ లక్షణాలు కావొచ్చు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయగ్రహణ, మానసిక స్థితి తీరుతెన్నుల్లో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి తగ్గిపోతే వీటి పనితీరూ మారిపోతుంది.




# పెదాలు నల్లగా మారి పగులుతున్నాయా..







చలికాలం వచ్చిదంటే చాలు.. చాలా మందికి పెదవులు పగిలిపోతాయి. ఈ సమస్యని దూరం చేయాంటే ఏం చేయాలో చూద్దాం. చలికాలం వచ్చిదంటే చాలు. చర్మ సమస్యలు వస్తాయి. అందులో ముఖ్యంగా పెదాలు కూడా పగులుతుంటాయి. దీంతో చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇలాంటి సమస్యల్ని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి. గ్రీన్ టీ వాడిన బ్యాగ్స్‌ని వేడినీటిలో నానబెట్టి తర్వాత పెదాలపై అప్లై చేసి మసాజ్ చేయడం వల్ల పెదాలపై నలుపుని తగ్గిస్తాయి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే పెదాలపై నలుపు తగ్గుతుంది. ఈ టిప్ వారానికి రెండు సార్లు ఫాలో అవ్వొచ్చు. కొబ్బరి నూనె.. కొబ్బరి నూనెలో మాయిశ్చరైజర్ గుణాలు ఉన్నాయి. ఇవి పెదవుల అందాన్ని, మృదుత్వాన్ని పెంచడానికి హెల్ప్ చేస్తాయి. కాబట్టి రోజూ రాత్రి పడుకునే ముందు కొబ్బరినూనె అప్లై చేయడం మంచిది. పసుపు.. కొందరి పెదాలు నల్లగా మారుతుంటాయి. అలాంటి సమస్యని దూరం చేయాలంటే పాలలో పసుపుని బాగా కలిపి పెదాలపై అప్లై చేయాలి. కాసేపటి తర్వాత మెల్లిగా మసాజ్ చేస్తూ పెదాలను క్లీన్ చేయాలి. బాదం ఆయిల్.. బాదం ఆయిల్‌లో మాయిశ్చరైజింగ్ గుణాలు కూడా ఉన్నాయి. ఇది పెదాలను హైడ్రేట్‌గా ఉంచడంలో సాయపడతాయి. దీనివల్ల పెదాల అందాన్ని పెంచుతాయి. దోసకాయ.. దోసకాయ తురుము కూడా పెదాలని అందంగా చేస్తుంది. అందుకోసం ముందుగా దోసకాయని తురుములా చేయాలి. అందులో నుంచి రసాన్ని పిండాలి. పెదవులపై ఈ రసాన్ని రాయండి. దీని వల్ల పెదాలపై నలుపు తగ్గుతుంది. పెదాలు పగలకుండా ఉంటాయి. రోజ్ వాటర్.. రోజ్ వాటర్ ఓ ఆస్ట్రింజెంట్. దీన్ని అప్లై చేస్తే పెదాల నుండి టాక్సిన్స్ తగ్గి పెదాలు అందంగా మారతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా ఈ రోజ్ వాటర్ అప్లై చేస్తే పెదాలు మాయిశ్చర్ అవుతాయి. పెదాలపై తేమ పెరుగుతుంది. తేనె.. తేనె కూడా నేచురల్ మాయిశ్చరైజర్. దీన్ని పెదాలపై అప్లై చేస్తే పెదాలు హైడ్రేట్ అవుతాయి. దీంతో పొడిబారడం సమస్య తగ్గి పెదాలు పగిలిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. ఇలాంటి సహజ పదార్థాలు వాడడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు. నిమ్మరసం.. నిమ్మరసం అనేది ఓ సహజ బ్లీచింగ్ ఏజెంట్. నిమ్మరసాన్ని పెదాలపై రాయాలి. 10 నిమిషాల తర్వాత కడిగితే పొడిబారడం తగ్గుతుంది. దీని వల్ల పెదాలపై చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. పెదాలు పగలవు. కలబందలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. దీనిని పెదాలపై అప్లై చేస్తే పొడి పెదాలు, ఇతర సమస్యలు దూరవుతాయి. అందుకే రెగ్యులర్‌గా ఈ టిప్ ఫాలో అయితే పెదాలు పగలడం, నల్లగా మారడం వంటి సమస్యలు ఉండవు.









# మీ పిల్లలు తినేప్పుడు ఫోన్ చూస్తున్నారా..?

ఈ రోజుల్లో పిల్లలకు ఫోన్ చూస్తూ తినడం అలవాటైపోయింది. అయితే, ఈ అలవాటు వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారింది. ప్రతి ఒక్కరూ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తున్నారు. పిసి పిల్లల్లోనూ ఫోన్ వాడకం వ్యసనంగా మారుతోంది. చాలా మంది అమ్మలు.. పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తూ ఉంటారు. భోజనం తినడానికి కొంచెం మారం చేసినా.. ఫోన్ పిల్లల ముందు పెట్టేస్తుం టారు అమ్మలు. ఒక అధ్యయనం ప్రకారం, 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 90 శాతం మంది మొబైల్ ఫోన్‌లను చూస్తూ ఆహారం తింటున్నారని తేలింది. పిల్లల కడుపు నిండుతుందని అనుకుంటున్నారు కానీ.. ఫోన్ చూసి ఆహారం తినడం వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతి క్రమంగా పిల్లలకు అలవాటుగా మారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. ఫుడ్ టేస్ట్ చూడలేరు.. పిల్లలు మొబైల్ చూస్తూ తింటే.. అతను ఎంత తింటున్నాడో అతనికి తెలియదు. వారి ప్లేట్‌లో ఏ ఫుడ్ ఉందో కూడా చూడరు. అటువంటి పరిస్థితిలో, ఒకరు అవసరానికి మించి తింటారు, ఇది ఊబకాయం ముప్పును పెంచుతుంది. మొబైల్ చూస్తూ ఆహారం తినడం వల్ల, పిల్లలు ఆహారాన్ని రుచి చూడటం మరచిపోతారు. తిండి బాగుందో లేదో అతనికి అర్థం కాదు. పిల్లవాడు మొబైల్ చూస్తూ తింటాడు, ఎప్పుడు ఆహారం తిన్నాడో కూడా అతనికి గుర్తిండదు. ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది.. భోజనం చేస్తూ ఫోన్ చూడటం వల్ల జీవక్రియ రేటు తగ్గుతుంది. దీని వల్ల ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది, కొవ్వును కాల్చే ప్రక్రియ కూడా మందగిస్తుంది. మీ చిన్నారి ఫోన్ చూస్తూ తింటుంటే, ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. అతని జీవక్రియ మందగించే అవకాశం ఉంది.

తల్లి-పిల్లల బంధంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్‌కు ఎడిక్ట్ అయితే.. తల్లిదండ్రులతో అతని బాండింగ్‌పా ఎఫెక్ట్ పడుతుంది. పిల్లలు స్మార్ట్ ఫోన్ చూస్తూ తింటుంటే.. వాళ్లు అన్నం తినిపిస్తున్న అమ్మ వంక కూడా చూడడు. ఈ అలవాటు తల్లీ, బిడ్డ బంధంపై చెడు ప్రబావం చూపుతుంది. అంతేకాదు.. పిల్లల మెదడుకు కూడా హానికరం చేస్తుంది. కళ్లకు హాని చేస్తుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్ చూస్తూ ఉంటే.. వారి కళ్లు కూడా బలహీనపడతాయి. మహమ్మారి తర్వాత పిల్లల్లో మయోపియా పెరగడానికి ఈ అలవాటు కూడా ఒక కారణం. ఇలా మానిపించండి.. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి అన్నీ నేర్చుకుంటారు. మీరు భోజన సమయంలో స్మార్ట్‌ఫోన్, లాఫ్‌టాప్‌కు చూడకూడదని గుర్తుంచుకోండి. పిల్లలకు ఫోన్ చూస్తూ తినే అలవాటు ఉంటే, వాళ్లకు ఫుల్ ఆకలిగా ఉన్నప్పుడే భోజనం పెట్టండి. మీ బిడ్డ ఆకలితో ఉన్నప్పుడు, అతను అల్లరి చేయండు,మొబైల్ గురించి ఆలోచించడు. కేవలం భోజనంపైనే ధ్యాస పెడతారు. మొబైల్ లేకుండా ఐదు నిమిషాల పాటు వారికి ఆహారం పెట్టడానికి ప్రయత్నించండి. అతను సరిగ్గా తింటే, ఈ సమయాన్ని పెంచవచ్చు. మీ పిల్లలకు భోజనం పెట్టేప్పుడు.. వాళ్లతో మాట్లాడుతూ ఉండండి. ఫుడ్ టేస్ట్, రంగు గురుంచి అడగండి. నవ్వుతూ, జోకులేస్తూ, సరదాగా గడిపితే మొబైల్ ఫోన్ చూపించి పిల్లలకు తిండి పెట్టాల్సిన అవసరం ఉండదు.






# రోజుకు 6 గంటలు కూర్చునే ఉంటున్నారా..



శారీరక శ్రమ లేకపోతే.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో డెస్క్ జాబ్ చేసేవారి సంఖ్య ఎక్కువైంది. కంప్యూటర్, లాప్‌టాప్‌ల ముందే గంటల కొద్దీ సమయం గడుపుతున్నారు. ఆఫీస్ పని పూర్తైన తర్వాత కూడా.. టీవీ, ఫోన్లు చూస్తూ టైమ్‌పాస్ చేసేస్తుంటారు. ఫలితంగా చాలామంది రోజంతా ఇంట్లో ఎలాంటి శారీరక శ్రమ లేకుండా గడుపుతున్నారు. ఇంట్లో ఉండేవారు కూడా బద్ధకం కారణంగా సోఫాలకు, బెడ్‌లకే అతుక్కుపోయి ఉంటున్నారు. రోజూ పగిటి పూట ఆరు గంటలు, అంతకంటే ఎక్కువ సమయం కూర్చునే ఉండటం లేదా పడుకుని ఉండేవారు, శారీరశ్రమ లేనివారు.. నిశ్చల జీవనశైలి ఫాలో అవుతున్నట్లు అర్థం అని నిపుణులు చెబుతున్నారు. శారీరక శ్రమ లేకపోతే అనేక ఆరోగ్య సమస్యలకు ఆహ్వానం పలికినట్లే అని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల తెలియకుండానే మన శరీరానికి బద్ధకం అలవాటవుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుంది, మానసిక స్థితిపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. నిశ్చల జీవనశైలి కారణంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయో ఈ స్టోరీలో చూద్దాం. గుండె జబ్బులు ముప్పు పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిశ్చలజీవనశైలి కారణంగా కార్డియోమయోపతి సమస్య వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కార్డియోమయో పతి వల్ల గుండెకు ఆక్సిజన్-రిచ్ బ్లడ్ పంపింగ్ తగ్గుతుంది. శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో కొవ్వు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ గుండె సమస్యలు, హార్ట్ ఎటాక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఉబకాయం.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో క్యాలరీ బర్న్ తగ్గుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి, పెద్దలు, యుక్తవయస్కులు వారానికి కనీసం రెండున్నర గంటలు శారీరక శ్రమలో పాల్గొనాలని నిపుణులు సూచిస్తున్నారు. నిశ్చల జీవనశైలి అధిక బరువు, ఊబకాయానికి దారితీయవచ్చని తాజా అధ్యయనం పేర్కొంది. మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.. వ్యాయామం చేసినప్పుడు.. మెదడు సెరోటోనిన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్ల విడుదలను ప్రేరేపిస్తుంది. సెరోటోనిన్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. నిశ్చల జీవన శైలి ఫాలో అయ్యేవారిలో.. సెరొటోనిన్ విడుదల తక్కువగా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమలేకపోతే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువైతే.. ధమనులలో పేరుకుపోతుంది, ఫలకం ఏర్పడుతుంది, రక్త నాళాలు సంకుచితం అవుతాయి. ఈ సంకుచితం.. రక్త ప్రవాహాన్ని పరిమితం చేస్తుంది, అధిక చెడు కొలెస్ట్రాల్ స్థాయిల కారణంగా.. గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ముప్పు ఎక్కువవుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హార్ఎటాక్, హైపర్‌టెన్షన్ వంటి తీవ్ర సమస్యల ముప్పు పెంచుతుంది. టైప్-2 డయాబెటిస్ ముప్పు పెరుగుతుంది.. ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. శరీరం ఇన్సులిన్‌కు తక్కువగా స్పందిస్తుంది. దీంతో టైప్2 డయాబెటిస్ వచ్చే ముప్పు పెరుగుతుంది. పిల్లలతోపాటు పెద్దలూ రోజూ అరగంటైనా వ్యాయామం, శారీరక శ్రమ, యోగా చేస్తే ఎన్నో అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.



# విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..



విటమిన్ డి లోపం అనేది నేడు చాలా మంది ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య. దీనిని తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. అలా కాకుండా కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవచ్చు. అవేంటో చూద్దాం.

విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..

విటమిన్ డి లోపం.. మిగతా సమయాల్లో కంటే చలికాలంలో ఎక్కువగా ఈ సమస్య వస్తుంది. దీని వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఇమ్యూనిటీ తగ్గడం, ఎముకల సమస్యలు చర్మ, జుట్టు సమస్యల వంటివి వస్తాయి. ఇలాంటివన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

విటమిన్ డి.. విటమిన్ డి అనేది సహజంగానే అందుతుంది. కొన్ని కారణాలతో దీనిని తగిన విధంగా అందకపోతే విటమిన్ డి లోపం సమస్య వస్తుంది. దీని నుంచి బయట పడాలంటే మందులు వాడొచ్చు. అది డాక్టర్ సలహాతోనే తీసుకోవాలి. వీటితో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా మనం మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఫ్యాటీ ఫుడ్స్ తింటాం. కాబట్టి, సరైన టైమ్‌కి తినేలా చూసుకోండి. కొవ్వు పదార్థాలు తినకపోతే ఓ చెంచా నెయ్యి తినొచ్చు. విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకుంటే నెయ్యి తర్వాతే తీసుకోవాలి. నెయ్యి గుడ్ ఫ్యాట్స్. అందుకే నెయ్యి తర్వాత విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకోవాలి.

విటమిన్ డి ఓ ముఖ్యమైన కొవ్వు. మీరు ఎక్కువ బెనిఫిట్స్ పొందాలనుకుంటే కొవ్వు పదార్థాలు తినడం, తిన్న వెంటనే ఫ్యాటీ ఫుడ్స్ తింటే బెనిఫిట్స్ అందుతాయి. ఉదయం, సాయంత్రం ఎప్పుడైనా తినొచ్చు. ఫ్యాటీ ఫుడ్స్ మాత్రం తీసుకోవాలి.

డాక్టర్ సలహా.. ఎప్పుడైనా సరే విటమిన్ డి ట్యాబ్లెట్స్ డాక్టర్ సలహా తర్వాతే తీసుకోవాలి. అది కూడా వారు రక్త పరీక్ష చేశాకే ఇస్తారు. అలానే తీసుకోవాలి. ఎందుకంటే చాలా మందికి వేర్వేరు డొసేజెస్ ఉంటాయి. అందుకే అలానే తీసుకోవాలి. సాధ్యమైనంత వరకూ సహజ మార్గాల ద్వారా దీన్ని తీసుకోవచ్చు. వీటితో పాటు.. రోజుకి 10 నిమిషాల పాటు సూర్యరశ్మిలో ఉండాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ సూర్యరశ్మికి ఉంటే విటమిన్ డి స్థాయిలు పెరుగుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. కొన్ని రోజులు రెగ్యులర్‌గా ట్యాబ్లెట్స్ తీసుకుంటే సమస్య తగ్గుతుంది. తర్వాత కొన్ని రోజులు మళ్ళీ సమస్య వస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా విటమిన్ డి స్థాయిని రెగ్యులర్‌గా చెక్ చేయాలి.



## కొత్తగా మరో 4 వరుసల నేషనల్ హైవే..

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు కేంద్రం ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రం, కేంద్రం ఇలా రెండు చోట్లా ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటంతో ఏపీలోని జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం పెరిగింది. ఇక ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లోనూ ఏపీలోని రహదారి ప్రాజెక్టుల కేంద్రం నిధులు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్‌లోని 142 జాతీయ రహదారుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 6,038.38 కోట్లు కేటాయించింది. కేంద్ర రోడ్లు, రవాణా శాఖ విడుదల చేసిన గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడి అయ్యాయి. ఇక వాడరేవు - చిలకలూరిపేట సెక్షన్‌కు అత్యధికంగా 250 కోట్లు కేటాయించినట్లు తెలిసింది.

అలాగే దేవులపల్లి మల్లాపాలెం జాతీయ రహదారి - 565 ఆధునికీకరణ కోసం రూ.210 కోట్లు కేటాయించారు. వేంపల్లి - చాగలమర్రి నేషనల్ హైవే-440 విస్తరణకు రూ.205 కోట్లు, 365 జాతీయ రహదారి విస్తరణకు రూ.204 కోట్లు కేటాయించారు. పుట్టపర్తి - కోడూరు సెక్షన్‌లో ఎన్‌హెచ్-342 ఆధునికీకరణకు, సంగమేశ్వరం- నల్లకాలువల మధ్య రోడ్డు విస్తరణకు, బి.కొత్తపల్లి జంక్షన్ - గోరంట్ల ఎన్‌హెచ్-716%=% విస్తరణకు రూ.200 కోట్లు చొప్పున కేటాయించారు. చిలకలూరిపేట - నకరికల్లు ప్రాజెక్టుకు రూ,150 కోట్లు కేటాయించారు మొత్తంగా 142 జాతీయ రహదారుల ప్రాజెక్టులకు రూ.6000 కోట్ల వరకూ కేటాయించినట్లు రోడ్లు, రవాణా శాఖ నివేదికల్లో వెల్లడైంది.

మరోవైపు వాడరేవు పిడుగురాళ్ల 167ఏ జాతీయ రహదారి విస్తరణ పనులు కేంద్రం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా బాపట్ల జిల్లా వాడరేవు నుంచి పల్నాడు జిల్లా నకరికల్లు అడ్డరోడ్డు వరకు నాలుగు వరుసల రహదారిని నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో ప్రస్తుతం రెండు వరుసల రహదారి ఉండగా.. దానిని నాలుగు వరుసలకు విస్తరించనున్నారు. మొత్తం 85 కిలోమీటర్ల మేరకు రహదారి విస్తరణ పనులు చేపడుతున్నారు. అయితే రెండు ప్యాకేజీలుగా వాడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నారు. మొదటి ప్యాకేజీలో భాగంగా వాడరేవు నుంచి చిలకలూరిపేట వరకు పనులు చేపడుతున్నారు. అలాగే చిలకలూరిపేట నుంచి నకరికల్లు వరకు రెండో ప్యాకేజీగా విభజించారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి అయితే చీరాల నుంచి సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు, అలాగే బాపట్ల, వాడరేవు వద్ద బీచ్ టూరిజం అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని అధికారుల అంచనా.

## గంగమ్మ జాతరలో అపశ్రుతి.. ఓ వ్యక్తి ప్రాణం పోయింది..

కడప జిల్లా పులివెందుల మండలం ఆర్ తుమ్మలపల్లి గ్రామంలో నిర్వహించిన గంగమ్మ చింతల జాతరలో అపశృతి చోటు చేసుకుంది. ఆర్ తుమ్మలపల్లిలో ఏటా శివరాత్రి మరుసటి రోజున గంగమ్మ చింతల జాతర ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో గ్రామస్తులు సిరిమాను బండిని కాడెద్దులకు కట్టి గ్రామం నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గంగమ్మ ఆలయానికి తీసుకెళ్తారు. అక్కడ పూజలు, బలులు ఇచ్చిన తర్వాత తిరిగి గ్రామానికి తీసుకొస్తారు. అయితే సిరిమాను తిరిగి గ్రామానికి బయలుదేరే సమయంలో అదే గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ సుదర్శన్ ప్రమాదవశాత్తూ బండి కింద పడిపోయాడు. తీవ్రగాయాల పాలైన అతడికి గ్రామస్తులు సపర్యలు చేసి పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతడిని పరీక్షించిన డాక్టర్లు అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. దీంతో ఆర్. తుమ్మలపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రెండేళ్ల క్రితం ఇదే జాతరలో మహేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి బండి నుంచి కిందపడి చనిపోయారని.. అయినప్పటికీ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో మరో ప్రాణం పోయిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

# సర్కారీ బడులకు శుభవార్త.. ఆ ఇబ్బంది తప్పినట్టే.!

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మరింత మెరుగు పరిచేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2025 ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. స్థానిక సంస్థల మీద భారం తగ్గించేందుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.

ఏపీ విద్యా వ్యవస్థను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయింపులు జరిపింది. పాఠశాలల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించనుంది. 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. రూ.3.22 లక్షల కోట్లతో పయ్యావుల ఏపీ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక బడ్జెట్‌లో విద్యారంగానికి



కూడా భారీగా కేటాయింపులు జరిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించనున్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు.

మరోవైపు ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ గురించి ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్.. ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. “ఏపీలో పాఠశాల విద్యను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించడం విప్లవాత్మకమైన నిర్ణయం. ఇది స్థానిక సంస్థలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమేగాక ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గిస్తుంది. సూపర్ హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించడానికి బడ్జెట్లో నిధులు కేటాయించాం. రాష్ట్రంలో 1 నుంచి 12వ తరగతివరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపజేస్తాం” అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు.

మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు మొత్తంగా.. 34,311 కోట్లు కేటాయించినట్లు నారా లోకేష్ తెలిపారు. గతేడాది కేటాయింపుల కంటే ఇది రూ.2076 కోట్లు అధికమని నారా లోకేష్ పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో ఏపీ మోడల్ విద్యావ్యవస్థను తీసుకు రావాలన్న తన సంకల్పానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తాయని నారా లోకేష్ అభిప్రాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్‌లో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

దీంతో ఏపీ యువత అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవకాశం కలుగుతుందంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా స్థానిక సంస్థలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలని ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# శ్రీవారి భక్తులకు ఒకరోజు అన్నదానానికి ఎంత ఖర్చవుతుందంటే?

తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ అద్భుత అవకాశం కల్పిస్తోంది. తిరుమలలో నిత్యాన్నదానం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే శ్రీవారి భక్తులకు అన్నదానం చేయాలనుకునే వారికి టీటీడీ అద్భుత అవకాశం ఇస్తోంది. తిరుమలలో అన్నదానం చేయాలనుకునే వారి కోసం టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు ఒక రోజు విరాళ పథకం ప్రారంభించింది. రూ.44 లక్షలు విరాళంగా అందిస్తే ఒక రోజు అన్నదానం చేసే అవకాశం కల్పిస్తోంది. అలాగే దాతల పేర్లను కూడా వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ప్రదర్శిస్తారు.



తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు నిత్యం వేలాది మంది భక్తులు సుదూర ప్రాంతాల నుంచి తరలి వస్తుంటారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు వోర్చి శ్రీవారిని దర్శించుకుంటూ ఉంటారు. శ్రీవారి దర్శనం కోసం కిలోమీటర్ల దూరం నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టీటీడీ చర్యలు తీసుకుంటూ ఉంటోంది. దర్శనం దగ్గర నుంచి వసతి, అన్నప్రసాదాలు ఇలా ప్రతీ విషయాన్ని చాలా జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ ఉంటుంది. ఇక తిరుమల శ్రీవారి భక్తుల ఆకలి తీర్చేందుకు తిరుమలలో నిత్యాన్నదానం జరుగుతూ ఉంటుందనే సంగతి తెలిసిందే. అయితే తిరుమలలో ఒకరోజు అన్నదానానికి ఎంత ఖర్చవుతుందనేదీ తెలుసా..

తిరుమల శ్రీవారి భక్తుల కోసం టీటీడీ అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటుంది. శ్రీవారి దర్శనం దగ్గర నుంచి శ్రీవారికి సేవ చేసుకునే వరకూ వివిధ కార్యక్రమాలు అమలు చేస్తూ ఉంటుంది. స్వామి వారి సేవలో పాల్గొని తరించాలనుకునే భక్తులు చాలా మంది టీటీడీని సంప్రదిస్తూ ఉంటారు. అయితే తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే లక్షలాది మంది భక్తులకు రుచిగా, శుచిగా అన్న ప్రసాదం అందించాలనుకునే భక్తుల కోసం టీటీడీ ఓ పథకం అమలు చేస్తోంది. తిరుమలలో ఒక రోజు అన్నప్రసాదాలు అందించేందుకు టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు ఒక రోజు విరాళ పథకం ప్రారంభించింది. తిరుమలలో ఒకరోజు పూర్తిగా అన్నప్రసాద వితరణ చేయాలనుకునే భక్తులు రూ.44 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని టీటీడీ తెలిపింది.

44 లక్షల రూపాయలు విరాళంగా అందిస్తే ఆ దాతల పేరు మీద ఒక రోజు శ్రీవారి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందిస్తారు. ఇందులో ఉదయం అల్పాహారం కోసం రూ.10 లక్షలు, మధ్యాహ్నం భోజనం కోసం రూ.17 లక్షలు, రాత్రి భోజనం కోసం రూ.17 లక్షలు ఖర్చు చేయనున్నారు. అలాగే దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించే అవకాశాన్ని కూడా టీటీడీ అందిస్తోంది. విరాళం అందించే దాతల పేర్లను కూడా ప్రదర్శిస్తారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో దాతల పేర్లను ప్రదర్శిస్తారు. తిరుమలలో అన్నప్రసాదం వితరణ చేయాలనుకునే భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, మరిన్ని వివరాలకు తమను సంప్రదించాలని టీటీడీ ఓ ప్రకటనలో కోరింది.

## 3.22 లక్షల కోట్లతో బడ్జెట్..

వ్యవసాయానికి 48 వేల కోట్లు ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను శాసనసభలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. రూ.3 లక్షల 22 వేల కోట్ల అంచనా వ్యయంతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను శాసనసభలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. రూ.3 లక్షల 22 వేల కోట్ల అంచనా వ్యయంతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. ఇందులో వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు.

**శాఖల వారీగా కేటాయింపులు..**

పోలవరం ప్రాజెక్టుకు- రూ.6,705 కోట్లు
అన్నదాత సుఖీభవ- రూ.6,300 కోట్లు
పాఠశాల విద్యకు-రూ.31,806 కోట్లు
ఉన్నత విద్యకు- రూ.2,506 కోట్లు
బీసీ సంక్షేమం-రూ.23,260 కోట్లు
ఎస్సీల సంక్షేమానికి-రూ.20,281
ఎస్టీల సంక్షేమానికి- రూ.8,159 కోట్లు
అల్పసంఖ్యాక వర్గాల కోసం- రూ.5,434 కోట్లు
వైద్యారోగ్య శాఖ-రూ.19,265 కోట్లు
పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ-రూ.18,848 కోట్లు
జలవనరుల శాఖ-రూ.18,020 కోట్లు



పురపాలక శాఖ-రూ.13,862 కోట్లు
ఇంధన శాఖ-13,600 కోట్లు
వ్యవసాయ అనుబంధ రంగాలకు- రూ.13,487 కోట్లు, రవాణాశాఖ-రూ.8,785 కోట్లు
సాంఘిక సంక్షేమం- రూ.10,909 కోట్లు
ఆర్థికంగా వెనుకబడినవారి సంక్షేమంకోసం-రూ.10,619 కోట్లు.



## రైతులకు శుభవార్త.. ఆ పథకం మళ్లీ వచ్చింది..

రాష్ట్రంలోని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఇక వ్యవసాయ అనుబంధ రంగాల కోసం వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెటారు. రూ.48,341.14 కోట్లతో అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇందులో రైతుల కోసం ఓ పథకాన్ని తిరిగి అమలు చేయనున్నట్లు అచ్చెన్నాయుడు ప్రకటించారు. వైసీపీ హయాంలో నిలిపివేసిన రైతులకు రాయితీపై సూక్ష్మపోషకాల పంపిణీతిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం (ఫిబ్రవరి 28) ప్రవేశపెట్టింది. రూ.3.22 లక్షల కోట్లతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2025ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో భాగంగా వ్యవసాయ బడ్జెట్‌ను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. రూ.48,341.14 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టారు అచ్చెన్నాయుడు. ఈ సందర్భంగా వైసీపీ హయాంలో నిలిపివేసిన ఓ కార్యక్రమాన్ని తిరిగి అమలు చేయనున్నట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. 2014 నుంచి 2019 వరకూ.. అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతులు తమ పొలంలో భూసారాన్ని పెంచుకునేందుకు, రైతులకు జింక్, జిప్సం, బోరాన్ వంటి సూక్ష్మపోషకాలను ప్రభుత్వం రాయితీపై అందిస్తూ వచ్చింది.

**రూ.240 కోట్లు ప్రతిపాదించినట్లు చెప్పారు. అలాగే ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 2 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల బఫర్ స్టాక్‌ల నిర్వహణ కోసం రూ.40 కోట్లు ప్రతిపాదించారు. ఏపీలో ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామన్న మంత్రి అచ్చెన్నాయుడు.. ఇప్పటికే 10 లక్షల కుటుంబాలు 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయాన్ని పాటిస్తున్నాయన్నారు.**

2014-19 మధ్య కాలంలో రైతులు దిగుబడి పెంచుకునేందుకు సుమారుగా 3 లక్షల మెట్రిక్ టన్నుల సూక్ష్మపోషకాలను అందించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేసిందని ఆరోపించారు. రైతుల బాగోగులను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని మళ్లీ అమలు చేస్తున్నట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి 5.98 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో రైతులకు రాయితీపై జింక్, జిప్సం, బోరాన్ వంటి సూక్ష్మపోషకాలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే భూసారాన్ని తెలుసుకోవడానికి ప్రస్తుతం వెట్ కెమిస్ట్రీ విధానం అనుసరిస్తున్నామని, దీని స్థానంలో డ్రై కెమిస్ట్రీ పద్ధతి ఫాలో కానున్నట్లు తెలిపారు.

రైతులకు రాయితీపై విత్తనాలను పంపిణీ చేస్తున్నామన్న మంత్రి అచ్చెన్నాయుడు.. ఇందుకోసం రూ.240 కోట్లు ప్రతిపాదించినట్లు చెప్పారు. అలాగే ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 2 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల బఫర్ స్టాక్‌ల నిర్వహణ కోసం రూ.40 కోట్లు ప్రతిపాదించారు. ఏపీలో ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామన్న మంత్రి అచ్చెన్నాయుడు.. ఇప్పటికే 10 లక్షల కుటుంబాలు 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయాన్ని పాటిస్తున్నాయన్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో 15 లక్షల రైతు కుటుంబాలతో 6.5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం చేయించడానికి రూ.61.78 కోట్లు ప్రతిపాదించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219. 65 కోట్లు, వడ్డీ లేని రుణాల పథకం కోసం రూ. 250 కోట్లు ప్రతిపాదించారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కోసం రూ.9400 కోట్లు, పంటల బీమా పథకానికి రూ.1023 కోట్లు ప్రతిపాదించారు.

# తిరుమల వెంగమాంబ అన్నదాన సత్రంలో తొక్కిసలాట

ఏపీలో అత్యధికంగా భక్తులు సందర్శించే పుణ్యక్షేత్రాలలో తిరుమల ఒకటి. శ్రీవారి అనుగ్రహం కోసం ఏటా లక్షల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారు. భక్తుల కోసం టీటీడీ ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేస్తూ ఉంటుంది. అయితే తిరుమల కొండకు సంబంధించి సోషల్ మీడియాలో ఆనేక రకాల వార్తలు వైరల్ అవుతుంటాయి. తాజాగా తిరుమలలోని వెంగమాంబ అన్నదాన కేంద్రంలో తొక్కిసలాట జరిగిందని.. బాలుడు చనిపోయాడంటూ వార్తలు వైరల్ అయ్యాయి.

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు నెలవైన తిరుమలకు నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. శ్రీవారిని దర్శించుకుని తరిస్తూ ఉంటారు. ఇక తిరుమల గురించి కూడా సోషల్ మీడియాలో నిత్యం ఎన్నో వార్తలు వైరల్ అవుతుంటాయి. అత్యధిక మంది భక్తులు దర్శించే ప్రముఖ పుణ్యక్షేత్రం కావటంతో తిరుమల గురించి వెలువడే ఏ వార్తైనా వెంటనే వైరల్ అవుతూ ఉంటుంది. ఈ క్రమంలోనే తిరుమలకు సంబంధించి తాజాగా ఓ వార్త నెట్టింట వైరల్ అయ్యింది.

తిరుమలలోని వెంగమాంబ అన్నదాన సత్రంలో అధికారుల నిర్లక్ష్యంతో జరిగిన తొక్కిసలాటలో ఓ బాలుడు మృతి చెందాడంటూ ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. 2025, ఫిబ్రవరి 22న తిరుమలలోని వెంగమాంబ అన్నదాన కేంద్రంలో జరిగిన తొక్కిసలాట కారణంగా ఓ బాలుడు చనిపోయాడంటూ సోషల్ మీడియాలో కొన్ని పోస్ట్‌లు వైరల్ అవుతున్నాయి. సాక్షి టీవీ ప్రచురించినట్లుగా ఉన్న ఓ వార్తా నివేదికతో ఈ పోస్టును వైరల్ చేస్తున్నారు. “తిరుమలలో మళ్ళీ దారుణం. వెంగమాంబ అన్నదాన కేంద్రంలో తోపులాటలో బాలుడు మృతి. వెంగమాంబ అన్నదాన సత్రం 4వ నెంబర్ హాల్ వద్ద తోపులాట. టీటీడీ సెక్యూరిటీ నిర్లక్ష్య వైఖరి వల్లే ప్రమాదం జరిగిందంటున్న బంధువులు” అంటూ పోస్టులు వైరల్ అవుతున్నాయి. అలాగే మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన కేంద్రంలో తొక్కిసలాట జరిగిందని, దీంతో బాలుడు కుప్పకూలిపోయాడని, ఆస్పత్రికి తరలించారంటూ యాంకర్ చెప్తుండటం అందులో ఉంది.



అయితే వైరల్ వార్తలలో ఎలాంటి నిజం లేదు. బాలుడు కార్డియాక్ అరెస్ట్ కారణంగా చనిపోయాడు. అలాగే అతనికి ముందే గుండె సంబంధిత వ్యాధులు ఉన్నాయి. అంతే కానీ వెంగమాంబ అన్నదాన కేంద్రంలో ఎలాంటి తొక్కిసలాట జరగలేదు.

వెంగమాంబ అన్నదాన కేంద్రంలో తొక్కిసలాట అంటూ జరుగుతున్న ప్రచారంపై టీటీడీ కూడా స్పందించింది. తొక్కిసలాట వార్తలను తోసిపుచ్చింది. అసలు ఏం జరిగిందనే దానిపై టీటీడీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. సోషల్ మీడియాలోనూ పంచుకుంది. తిరుమల అన్నప్రసాదం సెంటర్‌లో తొక్కిసలాటలో బాలుడు చనిపోయాడని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలు అవాస్తవమని టీటీడీ తెలిపింది, మంజునాథ్ అనే 16 ఏళ్ల బాలుడు కొన్నేళ్లుగా గుండె జబ్బుతో బాధపడుతున్నాడనీ.. ఫిబ్రవరి 22 సాయంత్రం వెంగమాంబ అన్నదా న సత్రంలో భోజనం చేసి బయట కు వస్తున్న సమయంలో అపస్మార క స్థితిలో వెళ్లిపోయినట్లు తెలిపింది.

అక్కడ ఉన్న సిబ్బంది వెంటనే బాలుడిని అశ్విని ఆసుపత్రికి తరలించారనీ.. అనంతరం మెరుగైన వైద్యం కోసం స్విమ్స్‌కు తరలించారని టీటీడీ వివరించారు. అయితే దురదృష్టవశాత్తు బాలుడు చనిపోయినట్లు తెలిపింది. అయితే తిరుమలలో అన్నదాన సత్రం క్యూలో తొక్కిసలాటలో చనిపోయాడంటూ వార్తను ప్రచారం చేయడం బాధాకరమని టీటీడీ తెలిపింది. తప్పుడు వార్తలు ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది.

ఇక తిరుమలలో ఎలాంటి తొక్కిసలాట జరగలేదంటూ టీటీడీ సీసీటీవీ ఫుటేజీని కూడా షేర్ చేసింది. బాలుడు కార్డియాక్ అరెస్ట్ వలన కుప్పకూలిపోయాడని, ఎలాంటి తొక్కిసలాట జరగలేదని కుటుంబసభ్యులు సైతం స్పష్టం చేశారు. అయితే తిరుమల అన్నదాన కేంద్రంలో తొక్కిసలాటలో బాలుడు చనిపోయాడని తప్పుడు కథనాలను ప్రచురించారంటూ వీడియోను షేర్ చేశారు. 16 ఏళ్ల మంజునాథ్‌కు అప్పటికే గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని.. ఫిబ్రవరి 22న కుప్పకూలి, ఆ తర్వాత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడని టీటీడీ తెలిపింది. తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన కేంద్రంలో తొక్కిసలాటలో బాలుడు చనిపోయాడంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అబద్ధం. ఆ బాలుడు అప్పటికే గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. భోజనం చేసి బయటకు వస్తున్న సమయంలో కార్డియాక్ అరెస్ట్ కారణంగా కుప్పకూలిపోయాడు. చికిత్స పొందుతూ ఆ తర్వాత ఆస్పత్రిలో చనిపోయాడు. కావున వైరల్ ప్రచారం అబద్ధంగా ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా నిర్ధారిస్తున్నాం.

# ప్రైవేటుకు ఎయిర్‌పోర్టులు?..

## వచ్చే ఏడాది మార్చినాటికి అమ్మేయనున్న కేంద్రం!



విమానాశ్రయాల ప్రైవేటీకరణను మోదీ సర్కారు మళ్లీ మొదలుపెట్టింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

విమానాశ్రయాల ప్రైవేటీకరణను మోదీ సర్కారు మళ్లీ మొదలుపెట్టింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని ఇంటర్-మినిస్టీరియల్ కన్సల్టేషన్‌లో ప్రస్తావనకు తీసుకొచ్చినట్టు కూడా చెప్తున్నారు.

జాతీయ నగదీకరణ ప్రణాళిక కింద 2022 నుంచి 2025 వరకు మొత్తం దేశవ్యాప్తంగా 25 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని కేంద్రం నిర్ణయించుకున్నది. వీటిలో భువనేశ్వర్, వారణాసి, అమృత్‌సర్, తిరుచ్చి, ఇండోర్, రాయ్‌పూర్, కాలికట్, కోయంబత్తూర్, నాగ్‌పూర్, పాట్నా, మధురై, సూరత్, జోధ్‌పూర్, రాంచీ, చెన్నై, విజయవాడ, రాజమండ్రి, వడోదర, భోపాల్, తిరుపతి, హుబ్లీ, ఇంపాల్, అగర్తల, డెహ్రాడూన్, ఉదయ్‌పూర్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ముందుగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బోర్డు (ఏఏఐ) 13 ఎయిర్‌పోర్టులను గుర్తించింది. దీంతో వీటి ప్రైవేటీకరణకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కేబినెట్ అనుమతికి సిద్ధమైంది. అయితే మధ్యప్రదేశ్ ప్రభుత్వం.. రాయ్‌పూర్, ఇండోర్ విమానాశ్రయాల ప్రైవేటీకరణకు అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సదరు జాబితా 11 ఎయిర్‌పోర్టులకు తగ్గింది. ఈలోగా గత ఏడాది లోక్‌సభ ఎన్నికలు రావడంతో ప్రైవేటీకరణకు బ్రేక్ పడింది. కానీ మూడోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే కొలువుదీరడంతో ఇప్పుడిక మళ్లీ విమానాశ్రయాల ప్రైవేటీకరణపై సర్కారు పెద్దలు దృష్టి సారించారు.

> ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణపై రాష్ట్రాల నుంచి గట్టిగానే విమర్శలు వస్తున్నాయి. లాభాల్లో ఉన్న విమానాశ్రయాలు ఈ దెబ్బతో నష్టాల్లోకి జారుకుంటాయని, ప్రైవేట్ రంగంలో కొన్ని బడా కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంలోకి దేశీయ విమానయాన పరిశ్రమ వెళ్లిపోతుందన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ప్యాసింజర్లపై అనవసరపు చార్జీలు వచ్చిపడతాయని, పారదర్శకత లోపిస్తుందని అంటున్నారు. ముఖ్యంగా అదానీ గ్రూప్ కోసమే ఈ ప్రైవేటీకరణ తంతు అన్న ఆరోపణలూ వస్తున్నాయి. ఇక ఇప్పటికే వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఈ నెల 1న పార్లమెంట్‌లో ప్రకటించిన బడ్జెట్‌లో.. రాబోయే ఐదేండ్లలో ప్రభుత్వ ఆస్తులను అమ్మి రూ.10 లక్షల కోట్లను ఖజానాకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ తిరిగి పట్టాలెక్కుతున్నది. ఇదిలావుంటే ప్రైవేటీకరణ ప్రక్రియలో భాగంగా తొలిసారి 6 పెద్ద ఎయిర్‌పోర్టులతో 7 చిన్న ఎయిర్‌పోర్టులను కలిపేయాలని భావిస్తున్నారు. వారణాసితో ఖుషీనగర్-గయా, అమృత్‌సర్‌తో కంగ్రా, భువనేశ్వర్‌తో తిరుపతి, రాయ్‌పూర్‌తో ఔరంగాబాద్, ఇండోర్‌తో జబల్‌పూర్, తిరుచిరాపల్లితో హుబ్లీ క్లబ్ చేయాలని చూస్తున్నారు.

# ఈ వృద్ధితో ఉద్యోగాలు పుట్టవ్



ఇటీవలికాలంలో బలహీనపడ్డ భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఇప్పటికే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ, ఇంకోవైపు ఆయా రేటింగ్ ఏజెన్సీలు కూడా ఇదే అంచనాల్ని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

ఇటీవలికాలంలో బలహీనపడ్డ భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఇప్పటికే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ, ఇంకోవైపు ఆయా రేటింగ్ ఏజెన్సీలు కూడా ఇదే అంచనాల్ని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈసారి జీడీపీ వృద్ధిరేటు అంచనాలను కూడా పెంచుతున్నాయి. అయితే ఈ అంచనాలు ఏమంత గొప్పగా లేవని రాజన్ పెదవి విరిచారు. ప్రస్తుతం చికాగో యూనివర్సిటీ బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాజన్.. తాజాగా ఓ బ్లూంబర్గ్ టెలివిజన్ ప్రతినిధికి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ.. దేశ జీడీపీ గాడినపడుతున్నదని ఆనందించాల్సిన అవసరం లేదని, ఇప్పుడున్న వృద్ధి అంచనాలు.. కొత్తగా జాబ్ మార్కెట్‌లోకి రాబోయే వాళ్లకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేవని తేల్చిచెప్పారు.

ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో దేశ జీడీపీ వృద్ధిరేటు 6 శాతానికిపైగానే ఉంటుందన్న అంచనాలు విస్తృతంగా వస్తున్న సంగతి విదితమే. బ్లూంబర్గ్ సర్వేలో ఆర్థికవేత్తలు సైతం ఇదే చెప్పారు. జూలై-సెప్టెంబర్‌తో పోల్చితే (నాడు ఏడు త్రైమాసికాల కనిష్ఠ స్థాయిని తాకుతూ 5.4 శాతంగా నమోదైంది) ఇది ఎక్కువే. అయినప్పటికీ భారత్ ఇంకా మెరుగైన వృద్ధిరేటును సాధించవచ్చని రాజన్ అభిప్రాయపడ్డారు. ఇంకో 2 శాతం పెరిగి 8 శాతం స్థాయిని అందుకోవాలని, అప్పుడే ఏటా మార్కెట్‌లోకి వస్తున్న నిరుద్యోగ యువతకు తగ్గ ఉద్యోగావకాశాలను సృష్టించగలమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారత్‌కు ఇప్పుడున్న స్థాయి వృద్ధి సరికాదన్నారు. కాగా, ఈ శుక్రవారం అక్టోబర్-డిసెంబర్‌కుగాను దేశ జీడీపీ గణాంకాలు అధికారికంగా విడుదల కానున్నాయి.

మందగించిన దేశ జీడీపీ వృద్ధిరేటును పరుగులు పెట్టించేందుకు దాదాపు ఐదేండ్ల తర్వాత ఆర్బీఐ ఇటీవలి ద్రవ్యసమీక్షలో కీలక వడ్డీరేటును పావు శాతం కోత పెట్టినది తెలిసిందే. ఈ నెలారంభంలో కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా రెపో రేటును 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తెచ్చారు. దీంతో ఆయా బ్యాంకులూ తమ రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. అయితే ఎకానమీని బలపర్చేందుకు ఈ నిర్ణయం ఒక్కటే చాలదని రాజన్ వ్యాఖ్యానించారు. యువతలో నైపుణ్యాభివృద్ధికి దోహదం చేసే చర్యలు కూడా తీసుకోవాల్సి ఉందన్నారు. ఉద్యోగావకాశాలు ఎంతగా పెరిగితే ఆర్థిక వ్యవస్థ కార్యకలాపాలు అంత గట్టిగా సాగుతున్నట్టవుతుందన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తు,సేవలపై అధిక సుంకాలను ప్రకటిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఈ కారణంగానే దేశీయ స్టాక్ మార్కెట్లు సైతం తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. అయితే ఈ సుంకాలపై రాజన్ స్పందిస్తూ.. అమెరికాతో సత్సంబంధాలు లాభదాయకమని, ఆ దేశం నుంచి చమురు, రక్షణపరమైన కొనుగోళ్లను పెంచడం మంచిదని అభిప్రాయపడ్డారు. అలాగే చాలా వస్తూత్పత్తులపై భారత్ సుంకాలను తగ్గించే వీలుందన్నారు. నిజానికి దీనివల్ల దేశ వృద్ధిరేటు ప్రగతికి వచ్చే నష్టమేమీ లేదన్న ఆయన.. పైగా పరిశ్రమలో పోటీ వాతావరణం నెలకొంటుందని, అది మంచిదేనని వ్యాఖ్యానించారు. ఇక ఆర్బీఐ గవర్నర్‌గా 2013 నుంచి 2016 వరకు రాజన్ పనిచేశారు.



# ఎట్టకేలకు లాభాల్లోకి సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వరుసగా ఐదు రోజులుగా పతనమైన సూచీలకు ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 147.71 పాయింట్ల లాభంతో 74,602 వద్ద నిలిచింది. దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వరుసగా ఐదు రోజులుగా పతనమైన సూచీలకు ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 147.71 పాయింట్ల లాభంతో 74,602 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ మాత్రం వరుసగా ఆరోరోజూ నష్టపోయింది. 5.80 పాయింట్లు కోల్పోయి 22,547.55 వద్దకు జారుకున్నది. ఫార్మా, మెటల్, ఐటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతో సూచీ తగ్గుముఖం పట్టింది. మార్కెట్లో మహీంద్రా అండ్ మహీంద్రా 2.61 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. జొమాటో, నెస్లె, బజాజ్ ఫిన్‌సర్వ్, మారు తి, టైటాన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, సన్ ఫార్మా, పవర్ గ్రిడ్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్ షేర్లు నష్టపో యాయి. గత ఐదు సెషన్లలో సెన్సెక్స్ 1,542.45 పాయింట్లు లేదా 2 శాతం నష్టపోయిన విషయం తెలిసిందే.

# తులం ధర ఎంతకు చేరిందంటే..?

రూపాయి పతనం నేపథ్యంలో వరుసగా రెండోరోజూ బంగారం ధర పెరిగింది. పసిడి ధర రూ.250 పెరగడంతో తులం ధర రూ.89,350కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.250 పెరిగి పది గ్రాములకు రూ.88,950కి చేరుకుంది. ఇక వెండి ధరలు మాత్రం రూ.500 తగ్గి కిలోకు రూ.99,500 పలుకుతున్నది. రూపాయి పతనం నేపథ్యంలో వరుసగా రెండోరోజూ బంగారం ధర పెరిగింది. పసిడి ధర రూ.250 పెరగడంతో తులం ధర రూ.89,350కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.250 పెరిగి పది గ్రాములకు రూ.88,950కి చేరుకుంది. ఇక వెండి ధరలు మాత్రం రూ.500 తగ్గి కిలోకు రూ.99,500 పలుకుతున్నది. డాలర్ ఇండెక్స్ పెరుగుల కారణంగా వెండి ధర తగ్గిందని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి పేర్కొన్నారు. ట్రంపు సుంకాల భయాలు, ఒత్తిడి కారణంగా ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు సైతం ఇబ్బందులుపడుతున్నాయి. అయితే, యూఎస్ ట్రెజరీ దిగుబడిలో తిరోగమనం వెండి ధరలు పెరుగుదల తక్కువగానే ఉండవచ్చని అంచనా. వాణిజ్య సుంకాలపై అనిశ్చితి మధ్య.. యూఎస్ డాలర్‌తో పోలిస్తే మంగళవారం రూపాయి 51 పైసలు తగ్గి రూ.87.23 వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (%వీజశ%)లో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో ఏప్రిల్ డెలివరీకి సంబంధించిన బంగారం కాంట్రాక్ట్ ధర 10 గ్రాములకు రూ.275 పెరిగి రూ.86,459కి చేరుకుంది. అదే సమయంలో కామెక్స్ బంగారం 2,930 నుంచి 2,955 మధ్య ట్రేడయ్యింది. మరోవైపు మార్చి డెలివరీకి సంబంధించిన వెండి ఫ్యూచర్స్ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కిలోకు రూ.241 పెరిగి రూ.95,330కి చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీ అనలిస్ట్ సౌమిల్ గాంధీ మాట్లాడుతూ.. మంగళవారం విడుదల కానున్న సీబీ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్, రిచ్‌మండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండెక్స్‌తో సహా స్థూల డేటా.. బులియన్ ధరలకు దిశానిర్దేశం చేసే యూఎస్ ఫెడరల్ రిజర్వ్‌లోని కొంతమంది సభ్యుల ప్రసంగాల కోసం వ్యాపారులు ఎదురు చూస్తున్నారన్నారు. దేశంలోని వివిధ నగరాల్లోని ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్స్ పసిడి ధర రూ.88,090 ధర పలుకుతున్నది. ముంబయిలో 22 క్యారెట్స్ బంగారం రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్ల పుత్తడి రూ.88,090 ధర ఉన్నది.

# కుప్పకూలిన ఆర్మీ విమానం.. 46 మంది సైనికులు దుర్మరణం



సైనికులతో వెళ్తున్న విమానం కుప్పకూలిపోయింది. ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఆ విమానం.. జనావాసాల మధ్య కూలింది. ఈ ఘటనలో 46 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇంకా స్థానికులు కూడా చనిపోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. అయితే గాల్లోకి ఎగిరిన ఆర్మీ విమానం.. ఎందుకు కూలిపోయింది అనేది ఇంకా అంతుచిక్కడం లేదు. సూడాన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ విమానం కూలిపోయింది. వైమానిక స్థావరం నుంచి బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలిపోవడం గమనార్హం. ఇక ఈ ఘోర విమాన ప్రమాదంలో ఆ విమానంలో ప్రయాణిస్తున్న 46 మంది జవాన్లు మృతి చెందారు. అంతేకాకుండా ఆ విమానం ఇళ్ల మధ్యలో కుప్పకూలిపోవడంతో స్థానిక ప్రజలు కూడా ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 10 మందికిపైగా గాయాలపాలైనట్లు సూడాన్ అధికారులు వెల్లడించారు. సహాయక చర్యలు కొనసాగుతుండగా.. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నట్లు తెలిపారు.

మంగళవారం సూడాన్‌లోని వాడి సయిద్నా వైమానిక స్థావరం నుంచి ఓ ఆర్మీ విమానం టేకాఫ్ అయింది. అయితే కొద్దిసేపటి తర్వాత ఆ విమానం రాడార్ నుంచి సిగ్నల్స్ కట్ అయిపోయాయి. ఈ క్రమంలోనే ప్రజలు నివసించే ప్రాంతాల్లో కూలిపోయింది. ఈ ఘటనలో విమానంలో వెళు_న్న 46 మంది సైనికులు ప్రాణాలు విడిచారు. అంతేకాకుండా విమానం కూలిపోవడంతో అక్కడ ఉన్న స్థానికులు కూడా కొందరు మరణించారు. ఇక ఈ ఘటనలో 10 మందికి పైగా గాయపడినట్లు సూడాన్ అధికారులు బుధవారం వెల్లడించారు. అయితే ఈ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీస్తున్నట్లు తెలిపారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సైనిక విమానం ఎలా కూలిపోయింది.. అసలు ఈ ప్రమాదానికి గల కారణాలు ఏంటి అనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. మరోవైపు.. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

ఇక సూడాన్‌లో గత కొంత కాలంగా అంతర్యుద్ధం కొనసాగుతోంది. సూడాన్‌పై పట్టు సాధించడం కోసం సూడాన్ సైన్యం, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య జరుగుతున్న అంతర్యుద్ధం ఇటీవలి కాలంలో మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలోనే న్యాలా ప్రాంతంలో ఇటీవల ఒక సైనిక విమానాన్ని కూల్చివేసినట్లు దార్ఫర్ పశ్చిమ ప్రాంతాన్ని పాలిస్తున్న ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్-ఆర్ఎస్ఎఫ్ ప్రకటించింది. అయితే ప్రస్తుతం జరిగిన విమాన ప్రమాదానికి.. సూడాన్ అంతర్యుద్ధానికి ఏదైనా సంబంధం ఉందా అని సూడాన్ అధికారులు విచారణ జరుపుతున్నారు. గతంలో లాగే ఈ సైనిక విమానాన్ని కూడా ఆర్ఎస్ఎఫ్ కూల్చివేసిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రభుత్వ చాట్ టూల్‌లో గలీజు పనులు..

## 100 మందికిపై నిఘా అధికారులపై వేటు!

కీలక ప్రభుత్వ సమాచార మార్పిడి కోసం నిర్దేశించిన టూల్‌ను కొందరు నిఘా అధికారులు అశ్లీల మేసేజ్‌లు చాటింగ్ కోసం వేదికగా మార్చుకున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఓ సామాజిక హక్కుల కార్యకర్త ఈ భాగోతాన్ని బయటపెట్టారు. దీంతో ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. వెంటనే అటువంటి అధికారులు గుర్తించాలని ఆదేశాలు జారీచేసిన ఎన్ఎస్ఏ డైరెక్టర్.. చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం అగ్రరాజ్యం అమెరికాలో సంచలనంగా మారిన ఈ వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశించారు.

అతి ముఖ్యమైన సమాచార మార్పిడి కోసం నిర్దేశించిన చాట్ టూల్‌ను అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుకునే వేదికగా మార్చుకున్నారనే ఆరోపణలపై 100 మందికిపై ఇంటెలిజెన్స్ అదికారులపై వేటు వేసేందుకు అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ సిద్ధమయ్యారు. అతి సున్నితమైన అంశాలను చర్చించేందుకు వినియోగించే ప్రభుత్వ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన చాట్ టూల్‌లో కొందరు అధికారులు అసభ్యకరమైన సందేశాలను పంపుకుంటున్నట్టు అధికారులు ఇటీవల గుర్తించారు. ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకుంటున్నట్లు ఫ్యాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తులసీ గబ్బార్డ్ వెల్లడించారు.

'చాట్‌టూల్‌లో అభ్యంతరకరమైన మేసేజ్‌లు పంపిన 15 ఏజెన్సీలకు చెందిన 100 మందికి పైగా అధికారులపై చర్యలు తీసుకుంటున్నాం.. వారి భద్రతా క్లియరెన్స్‌ను సైతం తొలగించాలని ఆదేశించాం.. ఇది భద్రతా విభాగం నమ్మకాన్ని, వృత్తిపరమైన నియమాలను ఉల్లంఘించడమే.. ట్రంప్ యంత్రాంగంలో ఇది ఆరంభం మాత్రమే.. క్షేత్రస్థాయిలో అవినీతిని నిర్మూలించి వ్యవస్థను శుభ్రం చేస్తాం.. తిరిగి నమ్మకాన్ని తీసుకొస్తాం' అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ అసభ్యకరమైన చాటింగ్‌లో పాల్గొన్న అధికారులను శుక్రవారంలోగా గుర్తించాలని తులసీ గబ్బార్డ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని ఎన్ఎస్ఏ కార్యాలయ ప్రతినిధి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు. అటు, ప్రభుత్వ చాట్ టూల్‌ను కొందరు అధికారులు దుర్వినియోగం చేయడాన్ని సహించేది లేదని ఎన్ఎస్ఏ స్పష్టం చేసింది. వారిని విధుల నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్ఎస్ఏ, డీఎన్ఐలు ఎక్స్‌లో పేర్కొన్నాయి. కాగా, చాట్ టూల్‌లో అసభ్యకరమైన మేసేజ్‌లు పంపుతున్న విషయాన్ని తొలుత హక్కుల కార్యకర్త క్రిస్టోఫర్ రూఫో గుర్తించారు. ట్రాన్స్ జెండర్‌లకు చెందిన మెసేజ్‌లు ప్రభుత్వ చాట్‌టూల్ ఇంటర్‌లింక్‌లో కనిపించినట్లు 'సిటీ జర్నల్'లో రూఫో పేర్కొన్నారు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో తులసీ గబ్బార్డ్ స్పందంచారు.

> ట్రంప్ యంత్రాంగంలో ఇది ఆరంభం మాత్రమే.. క్షేత్రస్థాయిలో అవినీతిని నిర్మూలించి వ్యవస్థను శుభ్రం చేస్తాం.. తిరిగి నమ్మకాన్ని తీసుకొస్తాం' అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ అసభ్యకరమైన చాటింగ్‌లో పాల్గొన్న అధికారులను శుక్రవారంలోగా గుర్తించాలని తులసీ గబ్బార్డ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని ఎన్ఎస్ఏ కార్యాలయ ప్రతినిధి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు. అటు, ప్రభుత్వ చాట్ టూల్‌ను కొందరు అధికారులు దుర్వినియోగం చేయడాన్ని సహించేది లేదని ఎన్ఎస్ఏ స్పష్టం చేసింది.

మరోవైపు, బైడెన్ హయాంలో సీఐఏ, ఎన్ఎస్ఏలోని వైవిధ్య కార్యక్రమాల్లో పనిచేసిన ఉద్యోగులను తొలగిస్తూ జారీచేసిన ఉత్తర్వులను ఫెడరల్ జడ్జ్ తాత్కాలికంగా నిలిపివేశారు. దీనిపై గురువారం తీర్పు వెలువడే అవకాశం ఉంది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలువురు ఉద్యోగులను వేర్వేరు కోర్టుల్లో వ్యాజ్యాలు దాఖలు చేశారు.

# నిర్భయ తరహా ఘటన.. బస్సులో మహిళపై అత్యాచారం..

ఆర్టీసీ బస్సులోనే మహిళపై అత్యాచారానికి ఓ దుండగుడు తెగబడ్డాడు. అది కూడా పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఈ దారుణం చోటు చేసుకోవడం గమనార్హం. ఢిల్లీలో నిర్భయ తరహాలోనే బస్సులో మహిళపై అత్యాచారం చేసిన ఘటన.. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం.. నిందితుడికి ఉరిశిక్షే సరైందని పేర్కొన్నారు. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని సీఎం తెలిపారు. ఇక ఈ ఘటనతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

మహారాష్ట్రలోని పూణే నగరంలో ఘోరం చోటు చేసుకుంది. పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలోనే ఆగి ఉన్న ఆర్టీసీ బస్సులో ఓ మహిళపై అత్యాచారం జరిగింది. ఈ ఘటన మహారాష్ట్రలో సంచలనంగా మారింది. రద్దీగా ఉండే బస్టాండ్ పక్కనే ఈ దారుణం చోటు చేసుకోవడంతో ప్రభుత్వం తీరుపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. మహారాష్ట్రలో శాంతి భద్రతలు క్షీణించాయంటూ మండిపడుతున్నాయి. దీంతో ఈ అత్యాచార ఘటన కాస్తా రాజకీయ రంగు పులుముకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. త్వరలోనే ఆ నిందితుడిని పట్టుకుంటామని మహారాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.

పూణేలోని నిత్యం రద్దీగా ఉండే స్వర్‌గేట్ బస్టాండ్‌లో ఈ ఘటన జరిగింది. సతారా జిల్లాలోని ఫల్తానా ప్రాంతానికి చెందిన ఓ మహిళ.. పూణేలోని ఇళ్లలో పని చేసుకుని జీవనం సాగిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం తెల్లవారుజామున ఆమె స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలో ఉన్న స్వర్‌గేట్ బస్టాండ్‌లో బస్సు కోసం వేచిచూస్తోంది. ఈ క్రమంలోనే ఆమెను గమనించిన ఓ వ్యక్తి.. అక్కడికి వచ్చి.. బస్సు ముందు ఉందంటూ తీసుకెళ్లాడు. అక్కడ అంతా చీకటిగా ఉండగా.. బస్సులో ప్రయాణికులు నిద్రపోతున్నారని.. అందుకే లైట్లు ఆన్ చేయలేదని మహిళను నమ్మించాడు. దీంతో అది నమ్మిన ఆ మహిళ బస్సు ఎక్కగానే.. వెంటనే లోపలికి చేరుకున్న ఆ వ్యక్తి డోర్ వేసి.. ఆ మహిళపై అత్యాచారానికి ఒడిగట్టాడు.

ఆ దారుణం తర్వాత.. బయటికి వచ్చి మరో బస్సు ఎక్కిన ఆ మహిళ.. తనపై జరిగిన అత్యాచార ఘటన గురించి తన స్నేహితురాలికి చెప్పింది. దీంతో ఆ విషయం కాస్తా వెలుగులోకి వచ్చింది. అనంతరం బాధితురాలు పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. వాటి ఆధారంగా నిందితుడు 36 ఏళ్ల దత్తాత్రేయ రాందాస్‌గా గుర్తించారు. గతంలో దత్తాత్రేయ రాందాస్ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో అతడిని పట్టుకునేందుకు 8 స్పెషల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశారు.



ఇక ఈ ఘటనపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ స్పందించారు. ఒక ఆడబిడ్డకు ఇలా జరగడం దురదృష్టకరమని.. పేర్కొన్నారు. నేరస్థుడికి ఉరి శిక్ష వేయడమే సరైందని పేర్కొన్నారు. ఆ వ్యవహారాన్ని స్వయంగా పరిశీలించి దర్యాప్తు చేయాలని.. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని పూణే పోలీస్ కమిషనర్‌కు అజిత్ పవార్ ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు.. ఈ ఘటనపై స్పందించిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దీన్ని తీవ్రంగా పరిగణించి పోలీసులను ఆదేశించారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని ట్వీట్ చేశారు. ఇక ఈ ఘటనపై మహారాష్ట్రలోని ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. పూణేలో శాంతి భద్రతలు క్షీణించాయని.. రోజురోజుకూ నేరాలు పెరిగిపోతున్నాయని మండిపడ్డాయి. మహారాష్ట్ర ప్రజలకు రక్షణ కల్పించడంలో దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వం విఫలమైందంటూ ఆరోపించాయి. ప్రమాదం జరిగిన బస్టాప్ వద్ద శివసేన (యూబీటీ) నేతలు నిరసనలు వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ సమీపంలోనే ఇలాంటి దారుణం జరిగిందని.. చట్టం పట్ల కొందరికి భయం లేకుండా పోయిందని పేర్కొన్నాయి. మహిళకు అన్యాయం జరుగుతుంటే పట్టించుకోలేదని.. పూణేలో నేరాలను అరికట్టడంలో హోంశాఖ విఫలమైందని ఎన్సీపీ (ఎస్పీ) ఆరోపించింది.



# సోషల్ మీడియాలో తమిళ తంబీలతో తగ్గేదేలే

ఇప్పుడు ఎక్కడ చూసినా పాన్ ఇండియా సినిమాలే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్టార్ హీరోలంతా పాన్ ఇండియా సినిమాలే చేస్తున్నారు. కానీ ఒకప్పుడు ఎక్కడ ఏ సినిమా హిట్ అయినా వెంటనే హక్కులు కొనుక్కొని వేరే ఇండస్ట్రీ వాళ్లు రీమేక్ చేసేవారు. అలా కోలీవుడ్-టాలీవుడ్ మధ్య ఎన్నో సినిమాలు రీమేక్ అయ్యాయి. అయితే అప్పటి సినిమాలపై సోషల్ మీడియాలో అప్పుడప్పుడూ ఫ్యాన్ వార్ జరుగుతూ ఉంటుంది. తాజాగా వెంకటేష్ 'ఆడవారి మటలకి అర్థాలే వేరులే' చిత్రంపై కోలీవుడ్ ఫ్యాన్స్ ట్రోల్స్ చేస్తున్నారు.

ఫ్యామిలీ ఆడియన్స్‌లో విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న హీరో వెంకటేష్. అప్పుడెప్పుడో వచ్చిన 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియారాలు' నుంచి ఇటీవల వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం వరకూ ఆయన చేసిన ఫ్యామిలీ సినిమాల లిస్ట్ చాలా పెద్దది. అయితే ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్‌లో ఆయన చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించింది. ముఖ్యంగా సెంటిమెంట్ పండించడంలో వెంకటేష్ దిట్ట అన్న విషయం తెలిసిందే.

అసలు 'రాజా' సినిమా క్లైమాక్స్ని ఎన్ని సార్లు చూసినా ఎమోషనల్ కాకుండా ఉండలేం. అంతలా తన నటనతో కట్టిపడేశారు వెంకీ. అలానే వెంకటేష్ కెరీర్‌లో 'ఆడవారి మాటలకి అర్థాలే వేరులే' చిత్రానికి కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. సెల్వ రాఘవన్ తెరకెక్కించిన ఈ చిత్రంలో వెంకీ సరసన త్రిష నటించింది. అప్పట్లో ఈ సినిమా సూపర్ హిట్ అయింది. ఈ చిత్రంలో పాటలు, వెంకటేష్ కామెడీ, అలానే సెంటిమెంట్ సీన్లలో నటన ఎవర్‌గ్రీన్ అనేలా ఉంటాయి.

అయితే 2007లో రిలీజైన ఈ చిత్రాన్ని ఏడాది తర్వాత ధనుష్ తమిళ్‌లో రీమేక్ చేశారు. 'యారాడి నీ మోహిని' పేరుతో వచ్చిన ఈ రీమేక్‌లో నయనతార హీరోయిన్‌గా నటించింది. అక్కడ కూడా ఈ సినిమా సూపర్ హిట్ అయింది. అయితే సోషల్ మీడియాలో తాజాగా కొంతమంది ధనుష్ ఫ్యాన్స్ యారాడి నీ మోహిని సినిమాలో ఎమోషనల్ సీన్లు షేర్ చేస్తూ 'ఒరిజినల్ కంటే బెటర్‌గా ఉంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. అంటే వెంకటేష్ కంటే ధనుష్ బాగా చేశాడని పోస్టులు పెడుతున్నారు.

ఇక ఈ పోస్టులు చూసిన వెంకీ ఫ్యాన్స్, టాలీవుడ్ ఆడియన్స్ ఘాటుగా బదులిస్తున్నారు. ధనుష్ గొప్ప నటుడే కానీ ఎమోషనల్ సీన్ల విషయానికొస్తే వెంకీ దరిదాపుల్లో కూడా ఏ హీరో నిలబడలేడంటూ పోస్టులు పెడుతున్నారు. ఇలా టాలీవుడ్ అంతా వెంకటేష్ వైపు నిల్చుంటే ధనుష్ ఫ్యాన్స్ వాళ్లతో ట్విట్టర్‌లో చిన్న సైజు యుద్ధమే చేస్తున్నారు. ధనుష్ అసురన్ సినిమాని వెంకటేష్ నారప్పగా రీమేక్ చేసి చెడగొట్టారంటూ పోస్టులు పెడుతున్నారు. మరోవైపు సూర్య చేసిన 'కాక కాక' చిత్రాన్ని ఘర్షణగా తీసి పాడు చేశారంటూ ఇష్టమొచ్చినట్లు పోస్టులు చేస్తున్నారు. ఇక వీటికి వెంకీ ఫ్యాన్స్ దీటుగా బదులిస్తున్నారు. నారప్పలో యాక్టింగ్ పరంగా వెంకీ సూపర్‌గా చేశారని.. అలానే కాక కాకలో సూర్య కంటే ఆ పాత్ర ఘర్షణలో వెంకీకే సూట్ అయిందంటూ పోస్టులు చేస్తున్నారు. ఇలా ధనుష్ వెంకీగా మొదలైన ఈ వివాదం.. కోలీవుడ్ టాలీవుడ్‌గా నడుస్తోంది. తమిళ తంబీలకి తగ్గేదేలే అంటూ రిప్లయ్ ఇస్తున్నారు మన ఆడియన్స్.

# ఇష్టమైన హీరోయిన్ ఎవరు..

బాలకృష్ణకి పద్మభూషణ్ అవార్డు రావడంపై ఆయన ఫ్యాన్స్ చాలా ఆనందపడ్డారు. ఇప్పటికే రాజకీయ, సినీ ప్రముఖులు చాలా మంది ఆయనకి శుభాకాంక్షలు కూడా చెప్పారు. ఇక బాలకృష్ణకి అవార్డు రావడంతో ఆయన చెల్లెలు నారా భువనేశ్వరి హైదరాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో తాజాగా ఓ పార్టీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాలయ్యని కూర్చోబెట్టి సరదాగా కొన్ని ప్రశ్నలు అడిగి ఆటపట్టించారు పురంధేశ్వరి, భువనేశ్వరి. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా పాల్గొన్నారు. అలానే మ్యూజిక్ డైరెక్టర్ తమన్, డైరెక్టర్లు అనిల్ రావిపూడి, మలినేని గోపీచంద్ కూడా ఈ పార్టీలో కనిపించారు. ఇక మీరు ఇప్పటివరకూ యాక్ట్ చేసిన హీరోయిన్లలో మీకు బాగా నచ్చిన ఒకరి పేరు చెప్పండి అంటూ భువనేశ్వరి అడిగారు. దీనికి బాలయ్య ఏం చెప్పారంటే?


ఈ ప్రశ్నకి సమాధానం చెప్పేందుకు బాలయ్య కాస్త ఇబ్బంది పడ్డారు. ఎవరి పేరు చెప్పినా వాళ్లతో మళ్లీ ఎఫైర్లు ఉన్నాయని అంటారు.. ఎందుకొచ్చింది అంటూ దాటవేశారు బాలయ్య. అయినా సరే నేనేం అనుకోను.. అర్థం చేసుకుంటాను ఒక్క పేరు మాత్రం





చెప్పు అంటూ అన్నయ్యని మళ్లీ ఇరికించారు భువనేశ్వరి. ఇంతలో ఎవరో కింద నుంచి 'వసు' (బాలయ్య భార్య) అంటూ అరిచారు. దీనికి అందరూ నవ్వుతుంటే వాళ్లు చెప్పినంత మాత్రాన వసుంధర పేరు చెప్తానా.. నువ్వు సినిమాలో అనలేదు కదా అయినా ఈ ప్రపంచమే ఒక వేదిక.. అందులో అందరం పాత్రధారులే.. కనుక వసుంధర కూడా నటే." అంటూ బాలకృష్ణ అన్నారు. అయినా కూడా వదలకపోయేసరికి చివరికి తన మనసులో మాట చెప్పారు బాలయ్య. తనకి బాగా ఇష్టమైన హీరోయిన్ విజయశాంతి అంటూ బదులిచ్చారు. అలానే ఇంకో ఇద్దరి పేర్లు కూడా చెప్పాలంటూ అడగ్గా రమ్యకృష్ణ, సిమ్రాన్ అంటూ చెప్పారు బాలయ్య. నిజానికి విజయశాంతి-బాలయ్య కాంబో అప్పట్లో ఓ ఊపు ఊపేసింది. విజయశాంతి-బాలయ్య మధ్య అప్పట్లో రూమర్స్ కూడా గట్టిగానే వచ్చాయి. వీరిద్దరూ కలిసి దాదాపు 17 సినిమాలు చేశారు. కథానాయకుడు, పట్టాభిషేకం, ముద్దుల క్రిష్ణయ్య, దేశోద్ధారకుడు, అపూర్వ సహోదరులు, భార్గవ రాముడు, మువ్వగోపాలుడు, భానుమతి గారి మొగుడు, భలే దొంగ, ముద్దుల మావయ్య.. ఇలా వీళ్ల కాంబోలో వచ్చిన చిత్రాల్లో దాదాపు 90 శాతం సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. టాలీవుడ్‌లోని బ్లాక్ బస్టర్ కాంబోల్లో బాలయ్య-విజయశాంతి జోడీ కూడా ఒకటి.

# 'పుష్ప 2' రీలోడెడ్ వెర్షన్ చూసి ఏడ్చేసిన అల్లు శిరీష్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన సినిమా 'పుష్ప 2: ది రూల్'. మూడేళ్ళ క్రితం వచ్చిన 'పుష్ప: ది రైజ్' చిత్రానికి సీక్వెల్ ఇది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎన్నో రికార్డులు బ్రేక్ చేసింది.. కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. ఇటీవలే రీలోడెడ్ వెర్షన్ ను ఓటీటీలో రిలీజ్ చేయగా.. ఆడియన్స్ నుంచి అనూహ్య స్పందన లభించింది. అయితే ఈ వెర్షన్ చూసి ఏడ్చేశానని హీరో అల్లు శిరీష్ తెలిపారు.

గతేడాది డిసెంబర్ ఫస్ట్ వీక్ లో 'పుష్ప 2: ది రూల్' సినిమా థియేటర్లలో విడుదలైంది. దీనికి అదనంగా మరో 20 నిమిషాలు ఫుటేజీని జోడించి, సంక్రాంతి తర్వాత రీలోడెడ్ వెర్షన్ ను రిలీజ్ చేసారు. ఈ క్రమంలో మరో 4 నిమిషాలు యాడ్ చేసి నెట్ ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా ఈ మధ్యనే స్ట్రీమింగ్ చేసారు. బన్నీ సోదరుడు అల్లు శిరీష్ తాజాగా ఓటీటీలో ఈ సినిమా చూసి, ఇన్స్టాగ్రామ్ లో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. థియేట్రికల్ వెర్షన్ లో మిస్సయిన లింక్స్ అన్నిటినీ కవర్ చేసారని అన్నారు.

'పుష్ప 2' క్లైమాక్స్ లో పుష్పరాజ్ తన ఇద్దరు స్టెప్ బ్రదర్స్ ని పట్టుకొని ఏడుస్తున్న సన్నివేశాన్ని ఫోటో తీసి అల్లు శిరీష్ ఇన్స్టా స్టోరీలో పంచుకున్నారు. "రీలోడెడ్ వెర్షన్ చాలా హై ఇచ్చింది. సినిమా చివరి వరకూ కన్నీళ్లు వచ్చాయి. థియేట్రికల్ వెర్షన్ లో మిస్ అయిన లింక్స్ అన్నీ ఇక్కడ కవర్ చేయబడ్డాయి" అని పోస్ట్ లో రాసుకొచ్చారు. ఇది ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 'పుష్ప 2' చిత్రం ముందుగా 3 గంటల 20 నిమిషాల నిడివితో థియేటర్లలోకి వచ్చింది. ఫైనల్ గా ఓటీటీలోకి వచ్చేసరికి ఈ సినిమా రన్ టైం 3 గంటల 40 నిమిషాలు అయింది. ఇటీవల కాలంలో ఇదే అతి పెద్ద తెలుగు సినిమా. 1977లో వచ్చిన 'దాన వీర సూర కర్ణ' చిత్రం ఇప్పటి వరకూ 3 గంటల 46 నిమిషాలతో లాంగెస్ట్ తెలుగు మూవీగా చరిత్రకెక్కింది. ఇప్పుడు 'పుష్ప 2: ది రూల్' రీలోడెడ్ వెర్షన్ రెండో స్థానంలో నిలిచింది. లవకుశ, సువర్ణ సుందరి, పాండవ వనవాసం, పాతాళ భైరవి లాంటి అలనాటి క్లాసిక్ మూవీస్ రన్ కూడా 'పుష్ప 2' కంటే తక్కువే ఉండటం గమనార్హం.

'పుష్ప 2' సినిమాలో అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. ఫహాద్ ఫాజిల్, జగపతిబాబు, రావు రమేష్, సునీల్, అనసూయ భరద్వాజ్, జగదీష్, అజయ్, బ్రహ్మాజీ, ఆడుకాలం నరేన్, జగదీశ్, మైమ్ గోపి, శ్రీతేజ్, తారక్ పొన్నప్ప తదితరులు కీలక పాత్రలు పోషించారు. శ్రీలీల స్పెషల్ సాంగ్ లో ఆడిపాడింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి క్యూబా సినిమాటోగ్రఫీ నిర్వహించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్ భారీ బడ్జెట్ తో నిర్మించారు. బాక్సాఫీస్ దగ్గర రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది.

# టైటిల్ మార్చేసి రిలీజ్ చేస్తున్న సిద్ధూ జొన్నలగడ్డ



టాలీవుడ్ లో క్యారక్టర్ ఆర్టిస్టుగా కెరీర్ ప్రారంభించి, హీరోగా నిలదొక్కున్న వారిలో సిద్ధూ జొన్నలగడ్డ ఒకరు. 'గుంటూరు టాకీస్' సినిమాతో జనాల దృష్టిలో పడిన సిద్ధూ.. ఆ తర్వాత సురేశ్ ప్రొడక్షన్స్ లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' అనే మూవీ చేసాడు. డైరెక్ట్ ఓటీటీలో విడుదలైన ఈ సినిమా యూత్ ఆడియన్స్ కి బాగా నచ్చేసింది. అయితే ఓటీటీలో వచ్చిన ఐదేళ్లకు ఇప్పుడు ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురావడానికి నిర్మాత రానా దగ్గుబాటి ప్లాన్ చేసారు.

'డీజే టిల్లు' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో క్రేజీ హీరోగా మారిపోయాడు సిద్ధూ జొన్నలగడ్డ. 'టిల్లు స్క్వేర్' చిత్రంతో 100 కోట్ల మైల్ స్టోన్ క్లబ్ లో చేరిపోయాడు. ప్రస్తుతం పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ లో నటిస్తున్నారు. అయితే కెరీర్ స్టార్టింగ్ లో అతను హీరోగా నటించిన చిత్రాల్లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' ఒకటి. దగ్గుబాటి రానా సమర్పణలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్.. 2020 కోవిడ్ పాండమిక్ టైంలో డైరెక్ట్ ఓటీటీలో రిలీజయింది. అయితే దాదాపు ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఈ చిత్రాన్ని టైటిల్ చేంజ్ చేసి థియేటర్లలో విడుదల చేయబోతున్నారు.

'క్షణం' ఫేమ్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' సినిమా తెరకెక్కింది. ఇందులో సిద్ధూ జొన్నలగడ్డ సరసన శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి వంటి ముగ్గురు అందాల భామలు హీరోయిన్లుగా నటించారు. సురేష్ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. థియేటర్లలో రిలీజ్ చెయ్యాలనే ఉద్దేశ్యంతోనే ఈ సినిమా తీశారు కానీ, కరోనా కారణంగా నేరుగా డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లో విడుదల చేయాల్సి వచ్చింది. నెట్ ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా 2020 జూన్ 25వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయబడింది. ఆ తర్వాత ఆహా ఓటీటీలోకి వచ్చింది. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

'డీజే టిల్లు'తో సిద్ధూ యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఏర్పడటంతో, ఆడియన్స్ అతని పాత సినిమాలను ఓటీటీలో చూడటం ప్రారంభించారు. వాటిల్లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' మూవీ విపరీతంగా ఆకట్టుకుంది. ఇలాంటి డిఫరెంట్ రోమ్ కామ్ ని బిగ్ స్క్రీన్ మీద ఎక్స్పీరియన్స్ చేయాలని సినీ ప్రియులు తరచుగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లకు సినిమాని థియేట్రికల్ రిలీజ్ కు రెడీ చేసారు. 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే పేరుతో వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. "టైటిల్ ఎందుకు మార్చామో అడగకండి. 'ఇట్స్ కాంప్లికేటెడ్' అంతే! ఊహించని డ్రామాతో ఫైనల్ గా ఈ ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదల అవుతుంది. మీ ప్రియమైన వారిలో ఒకరు లేదా ఇద్దరితో కలిసి సినిమా చూడండి" అని రానా ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా ఓ స్పెషల్ అనౌన్స్ మెంట్ వీడియోని షేర్ చేసారు. రానా, సిద్ధూ జొన్నలగడ్డ, రవికాంత్.. ఫన్నీ సంభాషణతో కూడిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో తనతో మరో సినిమా చేయమని రవికాంత్ అడగ్గా.. రానా దగ్గుబాటి నిర్మాతగా ఉంటే తాను చేయనని సిద్ధూ చెబుతాడు. రానా సినిమాని థియేటర్లలో రిలీజ్ చేయడని, ఇంగ్లీష్ పండుగైన వాలెంటైన్స్ డేకి 'ఇట్స్ కాంప్లికేటెడ్' చిత్రాన్ని విడుదల చేస్తే అప్పుడు తన బ్యానర్ లో మరో మూవీ చేస్తానని అంటాడు. థియేట్రికల్ రిలీజ్ చేయడమే కాదు, 'స్టార్ బాయ్' అనే ట్యాగ్ కూడా వేస్తానని రానా చెబుతాడు. అలా అయితే హీరోయిన్లతో కలిసి మూవీ ప్రమోషన్స్ చేయడానికి కూడా రెడీ అని సిద్ధూ బదులిస్తాడు. రెండు ఓటీటీలలో స్ట్రీమింగ్ చేయడం ఇల్లీగల్ అని, పాత టైటిల్ అసలు తమకు గుర్తే లేదంటూ సరదాగా సాగిన ఈ వీడియో ఆకట్టుకుంటోంది. యూత్ ఆడియన్స్ టార్గెట్ గా, పేరు మార్చుకొని మరీ వస్తోన్న 'కృష్ణ అండ్ హిజ్ లీలా' సినిమాకి ఎలాంటి ఆదరణ లభిస్తుందో చూడాలి.

# గోవాలో టాలీవుడ్ నిర్మాత ఆత్మహత్య..



టాలీవుడ్ నిర్మాత కృష్ణ ప్రసాద్ గోవాలో ఆత్మ హత్య చేసుకున్న ఘటన అందరినీ కదిలిస్తోంది. డ్రగ్స్ కేసు లోనూ ఇతగాడు ఇది వరకు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఇతను గోవాలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మీద సుప్రిత స్పందించింది. చనిపోయిన వ్యక్తిని తల్చుకుని కన్నీరు మున్నీరు అవుతోంది. ఈమేరకు సుప్రిత వేసిన పోస్ట్ అందరినీ కదిలిస్తోంది.

టాలీవుడ్ నిర్మాత కృష్ణ ప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నారనే వార్త ఒక్కసారిగా వైరల్ అవుతోంది. గోవాలో నిర్మాత కృష్ణ ప్రసాద్ సూసైడ్ చేసుకున్నాడని మీడియాలోనూ వార్తలు వస్తున్నాయి. ఇది వరకు డ్రగ్స్ కేసులోనూ అరెస్ట్ అయ్యాడని అంటున్నారు. ఇక కృష్ణ ప్రసాద్ గురించి ఇతర వివరాలు ఎవ్వరికీ అంతగా తెలియడం లేదు. అసలు ఇంతకీ ఇతను ఏ సినిమాలు చేశాడు? ఇంత వరకు తీసిన సినిమాలేవైనా బయటకు వచ్చాయా? అన్నది కూడా తెలియడం లేదు. కానీ తాజాగా సుప్రిత ఈ వ్యక్తి గురించి వేసిన పోస్ట్ మాత్రం అందరినీ కదిలిస్తోంది.

సొసైటీ ఫెయిల్డ్ హియర్ అంటూ బ్రోకెన్ హార్ట్ ఎమోజీని పెట్టి పోస్ట్ వేసింది. జీవితాంతం నిన్ను మిస్ అవుతూనే ఉంటాం అన్నా.. నా బాధలు ఎవరికి చెప్పుకోవాలి.. నీ బాధలు వినడానికి నేను లేకుండా చేశావ్ కదా అన్నా.. ఈ సోదరి నీకు ఎల్లప్పుడూ అండగానే ఉంటుందన్నా.. ప్లీజ్ త్వరగా తిరిగి రా అన్నా.. మిస్ యూ కేపీ అన్నా.. నువ్వు ఎక్కడున్నా టైగరే అంటావు గా.. నీ ఆత్మకు శాంతి కలగాలి అన్నా.. అంటూ సుప్రిత వేసిన పోస్ట్ అందరినీ కదిలిస్తోంది. మరి ఈ కృష్ణ ప్రసాద్‌కి సుప్రితకి ఎక్కడ ఎలా పరిచయం ఏర్పడిందని తెలియడం లేదు. ఇక సురేఖా వాణి సైతం ఈ వార్త మీద స్పందిస్తుందో చూడాలి. కృష్ణ ప్రసాద్ డ్రగ్స్ కేసులోనూ అరెస్ట్ అవ్వడం అందరికీ తెలిసిందే. ఇక అప్పులు, ఇతర ఆర్థిక సమస్యలు, ఈ డ్రగ్స్ కేసులతో డిప్రెషన్‌లోకి వెళ్లి ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉంటారని అంతా అనుకుంటున్నారు.

సుప్రిత ప్రస్తుతం సిల్వర్ స్క్రీన్ మీదకు వచ్చేందుకు రెడీ అవుతోంది. అమర్ దీప్‌తో కలిసి సుప్రిత ఓ మూవీని చేస్తోంది. అది కంప్లీట్ కాక ముందే మరో ప్రాజెక్టుని కూడా రెడీగా పెట్టినట్టుగా సమాచారం. వరుసగా చిత్రాలు చేస్తూ సుప్రిత ఇక సిల్వర్ స్క్రీన్ మీద సత్తా చాటాలని గట్టిగానే ఫిక్స్ అయిందనిపిస్తోంది.

# నా తప్పే.. క్షమించండి...



టాలీవుడ్ లో కలర్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ తో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కృష్ణ వంశీ. గతంలో 'గులాబీ' 'నిన్నే పెళ్లాడతా', 'సింధూరం', 'అంతఃపురం', 'మురారి', 'ఖడ్గం', 'చందమామ' లాంటి మెమరబుల్ మూవీస్ తీశారు. గత కొన్నేళ్లుగా ఆశించిన విజయాలు అందుకోలేకపోతున్నారు. ఇక తాజాగా ట్విట్టర్ ఎక్స్ లో చిట్ చాట్ నిర్వహించిన వంశీ.. ఫ్యాన్స్ అడిగే ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. భక్తి సినిమాలో హీరోయిన్ ని గ్లామర్ రోల్ లో చూపించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు.

తెలుగు ప్రేక్షకులకు క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. కుటుంబ కథా చిత్రాలతో టాలీవుడ్ లో తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. ఈ క్రమంలో ఎన్నో ఘన విజయాలు సాధించారు. అయితే గత కొన్నేళ్లుగా ఆయన తెరకెక్కించిన సినిమాలేవీ బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆడలేదు. వైవిధ్యమైన కథలు, విభిన్నమైన జోనర్స్ ట్రై చేస్తున్నా వర్కౌట్ అవ్వడం లేదు. దీంతో కాస్త గ్యాప్ తీసుకున్న దర్శకుడు.. సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు అభిమానులతో టచ్ లో ఉంటున్నారు. తాజాగా ట్విట్టర్ లో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలు ఇచ్చారు.

కృష్ణవంశీ నుంచి సినిమా వచ్చి దాదాపు రెండేళ్లు దాటిపోవడంతో, ఆయన త్వరలోనే మంచి చిత్రంతో రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కంప్లీట్ హర్రర్ జోనర్ లో ఓ మూవీ చేస్తే చూడాలని ఉందంటూ ఓ అభిమాని కామెంట్ పెట్టారు. దీనికి దర్శకుడు స్పందిస్తూ.. "నాకు కూడా హారర్ ఫిలిం చేయాలని చాలా ఇంట్రెస్ట్ ఉంది. చేద్దాం. వేరే లెవల్ లో ట్రై చేద్దాం. కొంచం టైం పడుతుంది" అని అన్నారు. అలాగే ఓ రాబరీ సినిమా కూడా చేయాలని మరో ఫ్యాన్ కోరగా.. "తప్పుని గొప్పగా కీర్తించకూడదు. అలాంటి సినిమాలు నేను చేయలేను.. చేయను కూడా. సినిమా అనేది ప్రజల మనస్సులలో తప్పుడు ఆలోచనలను రేకెత్తించకూడదు అని నేను భావిస్తున్నాను" అని బదులిచ్చారు.

'శ్రీ ఆంజనేయం' లాంటి భక్తి సినిమాలో హీరోయిన్ ఛార్మీని ఎందుకు అలా చూపించారు? అని మరో నెటిజన్ ప్రశ్నించగా.. అది తన తప్పేనని కృష్ణ వంశీ సమాధానమిచ్చారు. "తప్పేనండీ... క్షమించండి.. తీరని సమయాలు తీరని చర్యలు తీరని పనులు" అని రాసుకొచ్చారు. నితిన్, ఛార్మీ కౌర్ జంటగా కృష్ణవంశీ తెరకెక్కించిన చిత్రం 'శ్రీ ఆంజనేయం'. రెండు దశాబ్దాల క్రితం వచ్చిన ఈ ఫాంటసీ మూవీ ఫ్లాప్ అయింది. ముఖ్యంగా ఇందులో ఛార్మీ పాత్రను తీర్చిదిద్దిన విధానంపై అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. ఒక భక్తి సినిమాలో 'పూలగుమగుమ' లాంటి పాట పెట్టడం ఏంటని, దీంట్లో హీరోయిన్ గ్లామర్ డోస్ శృతిమించిందని దర్శకుడిని ట్రోల్ చేసారు. అయితే అలా చూపించడం తన తప్పేనని ఇన్నేళ్లకు అంగీకరించారు.

రామ్ గోపాల్ వర్మ శిష్యుడైన కృష్ణ వంశీ.. 1995లో 'గులాబీ' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. 'నిన్నే పెళ్లాడతా', 'సింధూరం', 'అంతఃపురం', 'సముద్రం', 'మురారి', 'ఖడ్గం', 'డేంజర్', 'రాఖీ', 'చందమామ', 'మహాత్మా' వంటి ఎన్నో మంచి సినిమాలకు ప్రేక్షకులకు అందించారు. అయితే 2011 తర్వాత వచ్చిన 'మొగుడు', 'పైసా', 'గోవిందుడు అందరివాడేలే', 'నక్షత్రం' లాంటి చిత్రాలు డిజాస్టర్లుగా మారాయి. ఆరేళ్ళ విరామం తర్వాత తీసిన 'రంగమార్తాండ' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది కానీ, కమర్షియల్ గా సక్సెస్ సాధించలేదు. ప్రస్తుతం ఎనిమిది తొమ్మిది కథలు రాస్తున్నాని, అవన్నీ ప్రాసెస్ లో ఉన్నాయని దర్శకుడు చెబుతున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,